# మనం

f /manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
శుక్రవారం
11-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 217
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, శుక్రవారం, తిథి : ఏకాదశి ఉ.05.06 వరకు, నక్షత్రం: మృగశిర, తె :04.01 వరకు, వర్జ్యం: ఉ.10.05-11.49 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.33-09.24 వరకు, రాహుకాలం: ఉ.10.46-12.21 వరకు


## 2వేల నోట్ల రద్దు.. 87శాతం నోట్లు తిరిగి రాక



**ముంబై, ఆగస్టు 10 :** రూ.2000 నోను ఆర్బీఐ ఉపసంహరించుకున్న తరవాత ఇప్పటి వరకు 87 శాతం రూ.2000 నోట్లు తమ వద్దకు వచ్చినట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ తెలిపారు. ద్రవ్య పరపతి కమిటీ నివేదికను ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. 2వేల నోట్లను విత్‌డ్రా చేయడం వల్ల మొత్తం మీద కావాల్సినంత మిగులు నగదు ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# వచ్చేది టిడిపి ప్రభుత్వమే



సైకో పాలనకు ఇక చరమగీతం

త్వరలోనే మంచి రోజులు వస్తాయి

వచ్చే ఎన్నికల్లో టీడీపీ ప్రభంజనం ఖాయం

అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

సైకో పాలన పోవాలని ప్రజలు కోరుకుంటున్నారు

కోడికత్తి కేసు నిందితుడిని చంపేసి ఆ నేరం నాపై వేస్తారేమో

శ్రీకాకుళం పర్యటనలో చంద్రబాబు

**శ్రీకాకుళం, ఆగస్టు 10 (మనం న్యూస్):**

సైకో పాలనతో ఏపి అంతటా పోలీస్ రాజ్యం నడుస్తోందని ఏపీ సీఎం జగన్‌మోహన్ రెడ్డిపై టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు విమర్శలు గుప్పించారు. 'కొత్తూరులో ప్రజల ఆదరణ చూస్తే జగన్ గుండె ఆగిపోతుందన్నారు. జగన్ ఇకనైనా సైకో ప్రవర్తన మానుకో. వచ్చే ఎన్నికల్లో టీడీపీ ప్రభంజనం ఖాయం అన్నారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు నీళ్లు తేవాలని భావించాం. వంశధార ప్రాజెక్టు ఎవరు తెచ్చారు. వంశధార నిర్వాసితులకు రాజశేఖర్ రెడ్డి రూ. లక్ష ఇచ్చాడు. టీడీపీ వచ్చిన తర్వాత రూ.5 లక్షలు ఇచ్చాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వంశధార నిర్వాసితులకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తాం. ఉత్తరాంధ్రలో దద్దమ్మ మంత్రులు ఉన్నారు. వైసీపీ ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టులపై ఎంత ఖర్చు పెట్టారో చర్చకు రాగలరా అని చంద్రబాబు ప్రశ్నించారు. పోలీస్ వ్యవస్థను క్రైంలో భాగం చేస్తున్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే రైతును రాజును చేస్తా. ఎకరాకు రైతుకు సంవత్సరానికి రూ.20 వేలు ఇస్తా. హత్యా రాజకీయాలు చేసే వారిని భూ స్థాపితం చేస్తాను. గంజాయి విచ్చలవిడిగా దొరుకుతుంది. యువత భవిష్యత్‌తో ఆడుకుంటున్నారు. రాష్ట్రాన్ని నాశనం చేసిన ముఖ్యమంత్రి జగన్.' అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు సీఎం జగన్‌కు బుద్ధి చెబుతారని టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడారు. 'కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే జగన్ గుండెల్లో రైళ్లు ..మిగతా 2లో



## మూజువాణి ఓటుతో వీగిన అవిశ్వాస తీర్మానం

**న్యూఢిల్లీ, ఆగస్టు 10 :** కేంద్రంపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం లోక్‌సభలో వీగిపోయింది. మూజువాణి ఓటుతో అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. లోక్‌సభలో విపక్షాల వాకౌట్ చేయడంతో ఓటింగ్ లేకుండానే అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి లోక్సభ నుంచి సస్పెండ్ అయ్యారు. పార్లమెంట్లో బీజేపీ నేత ప్రహ్లాద్ జోషి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆమోదించడంతో కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరిని లోక్‌సభ నుంచి సస్పెండ్ చేశారు. ప్రివిలేజెస్ కమిటీ అధిర్ రంజన్ చౌదరికి వ్యతిరేకంగా ..మిగతా 2లో



## విపక్షాలది విష ప్రచారమే..

మణిపూర్ శాంతికి నాదీ హామీ..

ఈ పాపం కాంగ్రెస్‌ది కాదా?

అవిశ్వాసంపై చర్చలో మోడీ ఫైర్

అవిశ్వాసం మాకు ఎప్పటికీ అదృష్టమే

ప్రధాని నరేంద్ర మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 10 :** ఐదేళ్లు గడువిచ్చినా.. ప్రతిపక్షాలు అవిశ్వాసానికి సిద్ధం కాలేకపోయాయని, నో కాన్ఫిడెన్స్.. నో బాల్గానే మిగిలిపోయింది ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. మణిపూర్ అంశంపై విపక్ష ఇండియా కూటమి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సందర్భంగా గురువారం సాయంత్రం లోక్‌సభలో ప్రసంగించారాయన. ఈ మోషన్ మీద మీ చర్చ ఎలా జరిగింది?.. చర్చ సమయంలో మీరు మాట్లాడిన ప్రతీ మాట దేశం మొత్తం వింది. సోషల్ మీడియాలో దీనిపై ఏమని చర్చించారో తెలుసా?.. 'విపక్షాలు ఫీల్డింగ్ చేస్తుంటే.. ఫోర్లు, సిక్సర్లు మా నుంచి పడ్డాయి' అని మోదీ ఛలోక్తులు సంధించారు.

**మా గెలుపును నిర్ణయించేశారు**

దేవుడే ఎంతో దయ గలవాడు. ఏదో ఒక విధంగా మాట్లాడాలని చూస్తాడు. దేవుడి దయతోనే ..మిగతా 2లో



## మోడీ ఏమైనా దేవుడా..

రాజ్యసభలో ఖర్గే తీవ్ర అసహనం

**న్యూఢిల్లీ, ఆగస్టు 10 :** ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే గురువారం కీలక వ్యాఖ్యలు చేశారు. సభలో ఖర్గే మాట్లాడుతుండగా పాలకపక్ష ఎంపీలు నినాదాలతో హోరెత్తించడంతో ఓ దశలో ఖర్గే సహనం కోల్పోయారు. సభ్యులు అదే పనిగా నినాదాలు చేస్తుండటంతో ఆయన ఒకింత ఆగ్రహానికి లోనయ్యారు. ప్రధాని సభలోకి వస్తే ఏమవుతుంది ఆయన ఏమైనా దేవుడా.. ఆయన పరమాత్ముడు కాదని ..మిగతా 2లో

## సామాన్య భక్తులకే నా ప్రాధాన్యం

ధనవంతుల సేవలో తరించేవాడిని కాదు

హిందూ ధార్మికతను ప్రపంచవ్యాప్తం చేస్తాం

స్వామివారి సేవకులకు సేవకుడిని

టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి



**తిరుమల, ఆగస్ట్ 10, (మనం న్యూస్):** సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం చేయించడానికే ప్రాధాన్యత ఇస్తానని, ధనవంతుల సేవలో తరించేవాడిని కాదని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. ధనవంతులు, విఐపిలు దర్శనాల గురించి తాపత్రయపడితే స్వామివారి ఆశీస్సులు లభించవనే వాస్తవం గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షుడిగా పదవీ ప్రమాణస్వీకారం చేసిన అనంతరం గురువారం ఆయన అన్నమయ్య భవనంలో మీడియాతో మాట్లాడారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి దయ, ఆశీస్సులతో ఊహించని విధంగా తనకు రెండవ సారి టీటీడీ చైర్మన్‌గా పనిచేసే మహద్భాగ్యం దక్కిందన్నారు. ఇంతటి అదృష్టం ఇచ్చిన స్వామివారికి, మరోసారి పనిచేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 2006 నుండి 2008 వరకు టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా పని చేసిన సమయంలో ఒక వైపు సనాతన హిందూ ధర్మాన్ని దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం చేస్తూనే, సామాన్య భక్తులకు అవసరమైన వసతుల కల్పనకు అనేక నిర్ణయాలు తీసుకుని అమలు చేశామన్నారు. మరోవైపు ..మిగతా 2లో



## తక్కువ వడ్డీకే రుణాలు

తక్కువ వడ్డీలకే రైతులకు, మహిళలకు రుణాలు అందించాలి: సీఎం జగన్

నెట్‌వర్క్ మరింత బలోపేతం దిశగా

పీఏసీఎస్‌ల, డీసీసీబీలు, డీసీఎంఎస్‌ల బలోపేతంపై చర్చ

సహకార శాఖపై సీఎం జగన్ సమీక్ష

**అమరావతి, ఆగస్టు 10 (మనం న్యూస్):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, కేంద్రసహకార బ్యాంకులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమీక్ష నిర్వహించారు. తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో ఈ సమీక్ష నిర్వహించిన సమీక్షలో.. వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి గోవర్ధన్ రెడ్డి, సీఎస్ జవహర్ రెడ్డి, వ్యవసాయం, సహకారశాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, ఆర్థికశాఖ కార్యదర్శి కెవీవీ సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు. ఈ సమీక్షలో పీఏసీఎస్‌ల, డీసీసీబీలు, డీసీఎంఎస్‌ల బలోపేతంపై చర్చించారు. వాటి నెట్‌వర్క్ మరింత బలోపేతం దిశగా సీఎం జగన్ చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ.. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను, రైతు భరోసా కేంద్రాలను ఒకదానితో ఒకటి అనుసంధానం చేశామన్నారు. ఆర్బీకేలు వచ్చిన నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న అవసరాలకు అనుగుణంగా డీసీఎంఎస్ పనులు, కార్యక్రమాలపై అధ్యయనం జరగాలని అధికారులకు తెలిపారు. ప్రైమరీ, సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ వ్యవస్థలు డీసీఎంఎస్‌ల ద్వారా ఇంటిగ్రేడ్ ..మిగతా 2లో



## సివిల్స్ అభ్యర్థులకు ఆ సడలింపులు ఇవ్వలేం : కేంద్రం

**న్యూఢిల్లీ, ఆగస్టు 10 :** దేశ అత్యున్నత సర్వీసుల్లో ఉద్యోగుల ఎంపికకు నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షకు సంబంధించి ప్రస్తుతం ఉన్న నిబంధనల్లో ఎలాంటి మార్పులు ఉండవని కేంద్రం తేల్చి చెప్పింది. కరోనా మహమ్మారి, ఆ తర్వాత విధించిన లాక్డౌన్ కారణంగా ఒక ఏడాది కోల్పోయిన అభ్యర్థులకు వయో సడలింపు ఇచ్చే ప్రతిపాదన ఉందా? అని కాంగ్రెస్ ఎంపీ దీపేందర్ సింగ్ హుడా అడిగిన ప్రశ్నకు కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ ..మిగతా 2లో



## గ్రామాల్లో సర్పంచ్‌ల ఆత్మహత్యలు

పంచాయితీ నిధుల దారిమళ్లింపు

బిజెపి, జనసేనల ఉమ్మడి ఆందోళన

రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌లతో కలసి ధర్నాలు

సర్పంచ్‌ల ఆత్మహత్యలకు జగనే కారణమన్న పురంధేశ్వరి

**విజయవాడ, ఆగస్టు 10 (మనం న్యూస్):** రాష్ట్రంలో పంచాయితీరాజ్ నిధులను కాజేయడం ద్వారా గ్రామాలను నిర్వీర్యం చేస్తున్నారని బిజెపి దుయ్యబట్టింది. పంచాయితీలకు ..మిగతా 2లో

## విశాఖ రుణం తీర్చుకోలేనిది

వైసీపీని ఆంధ్రా నుంచి తన్ని తరిమేయాలి

అది విశాఖ నుంచే మొదలు కావాలి

రాష్ట్రాన్ని నాశనం చేయడానికి ఒక్కడు చాలు

విశాఖ వారాహియాత్రలో పవన్ కళ్యాణ్ పిలుపు

**విశాఖపట్టణం, ఆగస్టు 10 (మనం న్యూస్):** వైసీపీని ఆంధ్రా నుంచి తన్ని తరిమేయాలి.. అది విశాఖ నుంచే కావాలని జగన్ సర్కార్‌పై మరోసారి జనసేన అధినేత పవన్‌కల్యాణ్ నిప్పులు చెరిగారు. వారాహి యాత్ర మూడో విడతలో భాగంగా విశాఖలోని జగదాంబ సెంటర్‌లో ..మిగతా 2లో



**మంచిమాట**

సమయం వచ్చినప్పుడు
మనసులోని మాట
చెప్పక పోతే అది
చెప్పాలనుకున్నప్పుడు
సమయం ఉండకపోవచ్చు
కొన్నిసార్లు మనమే
ఉండకపోవచ్చు.

**శుభోదయం**

## శృతి మించిన ఇసుక మాఫియా

తాడేపల్లి ప్యాలెస్ నుంచి ఆదేశాలు రాక

ప్రభుత్వంపై టిడిపి యువనేత లోకేశ్ విమర్శలు

180వ రోజు పాదయాత్రలో పాల్గొన్న యువనేత

**పల్నాడు, ఆగస్టు 10 (మనం న్యూస్):** రాష్ట్రంలో ఇసుక మాఫియాయాల ఆగడాలు శృతిమించి పోతున్నాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వ్యాఖ్యలు చేశారు. పల్నాడు జిల్లా పెదకూరుపాడు నియోజకవర్గంలో యువగళం ..మిగతా 2లో



## కర్నూలు పట్టణంలో ఎన్ఐఎ సోదాలు

**కర్నూలు, ఆగస్టు 10 (మనం న్యూస్):** కర్నూల్ పట్టణంలో గురువారం జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు సోదాలు నిర్వహించారు. కర్నూల్ పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులు నిషేధిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా అనే సంస్థతో సంబంధాలు ఉన్నట్లు అనుమానం ఉండటంతో.. అధికారులు ఆ ఇద్దరి నివాసాల్లో ఏకకాలంలో సోదాలు చేశారు. ఒకరు ఆటో నగర్‌లో నివాసం ఉంటుండగా, మరొకరు ఓల్డ్ సిటీలో నివాసముంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఇద్దరిని అధికారులు అదుపులోకి తీసుకుని పోలీసు రెస్ట్ హౌస్‌కు తరలించారు. వారిద్దరిని విచారిస్తున్నారు. తెలంగాణలోని కరీంనగర్‌లో నిన్న ఎన్ఐఏ సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. పీఎఫ్ఐతో సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న ఆ వ్యక్తి ఇంట్లో సోదాలు చేశారు. అయితే అతను ప్రస్తుతం విదేశాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## విపక్షాలది విష ప్రచారమే..

(మొదటిపేజీ తరువాయి)

విపక్షాలు అవిశ్వాసం పెట్టాయని నమ్ముతున్నా. 2018లో అవిశ్వాస తీర్మానం సందర్భంగా నేను చెప్పాను, ఇది మాకు బలపరీక్ష కాదు, వారికి బలపరీక్ష అని. ఫలితంగా వారు ఎన్నికల్లో ఓడిపోయారు. ఒక రకంగా చెప్పాలంటే ప్రతిపక్షాల అవిశ్వాసం మాకు ఎప్పుడూ అదృష్టమే. ఈ రోజు మీరు మీరు (ప్రతిపక్షం) చేసిన పని మా గెలుపును నిర్ణయించేసింది. 2024 ఎన్నికల్లో ఎన్డీయే, బీజేపీ గొప్ప విజయం సాధిస్తాయని, మునుపటి రికార్డులన్నింటినీ బద్దలు కొడతాయని.. ప్రజల ఆశీర్వాదంతో తిరిగి అధికారంలోకి వస్తాయని ఒక అభిప్రాయానికి వచ్చేశా.

**భారత్ ఎదుగుదలను ప్రపంచం చూస్తోంది**

అవిశ్వాసం, అహంకారం విపక్షాల నరనరాల్లో నిండిపోయింది. భారత్ను అప్రతిష్టపాలు జేసేందుకు విపక్షాలు ప్రయత్నించాయి. ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేసేందుకు విపక్షాలు ప్రయత్నించాయి. మేం దేశ ప్రతిష్టతను ఖండాంతరాలకు వ్యాపింపజేశాం. స్కామ్లు లేని భారత్ను అందించాం. ఫలితంగానే.. భారత్పై ప్రపంచ దేశాల్లో ఒక నమ్మకం ఏర్పడింది. దేశం ఎంత బలపడిందో చెప్పేందుకు విదేశీ పెట్టుబడులే నిదర్శనం. మన సంక్షేమ పథకాలను ఐఎంఎఫ్ ప్రశంసించింది. భారత్ నలుమూలలా విస్తారంగా అవకాశాలు దక్కుతున్నాయి. భారత్ ఎదుగుదలను ప్రపంచం చూస్తోంది.

భారత్లో ప్రణాళిక, కృషి కొనసాగింపు కొనసాగుతుంది. అవసరాన్ని బట్టి దానికి కొత్త సంస్కరణలు ఉంటాయి. పనితీరు కోసం అన్ని ప్రయత్నాలు చేయబడతాయి. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నాం. మీరు 2028లో అవిశ్వాస తీర్మానాన్ని తీసుకొచ్చినప్పుడు, ప్రపంచంలోని మొదటి మూడు దేశాలలో దేశం ఒకటిగా ఉంటుందని దేశం విశ్వసిస్తోంది అంటూ ప్రధాని మోదీ విపక్షాలను ఉద్దేశించి ఎద్దేవా చేశారు.

**కోల్‌కతా నుంచి ఫోన్ వచ్చిందా?**

ఈ అవిశ్వాసంతో మునుపెన్నడూ చూడనివి, కొత్తవి, ఊహించలేనివి చూస్తున్నాం. ఫ్లోర్ లీడర్ అధిర్ రంజన్ మాట్లాడకపోవడం విడ్డూరం. ఆయన్ని కాంగ్రెస్ ఎందుకు మాట్లానివ్వలేదు. బహుశా కోల్కతా నుంచి ఫోన్ వచ్చిందేమో. కాంగ్రెస్ ఆయన్ని పదే పదే అవమానిస్తూ వస్తోంది. అందుకే ఆయన్ని పక్కనపెడుతోంది.

అవినీతిలో కూరుకుపోయిన పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చాయి. తమ విధానాలతో దేశం కంటే పార్టీనే ముఖ్యమని కొన్ని విపక్ష పార్టీలు చాటి చెబుతున్నాయి. బహుశా మీకు దేశంలోని పేదల ఆకలితో పట్టింపులేదేమో. ఎందుకంటే వాళ్లకు అధికార దాహమే ఆలోచనగా ఉండిపోయింది కాబట్టి.

**ఎల్ఐసీపై దుష్ప్రచారం చేశారు**

అనరాని మాటలు అనడంతో విపక్షాల మనస్సులు శాంతించి ఉంటాయి. భారత్లో జరిగిన మంచిని విపక్షాలు సహించలేకపోతున్నాయి. ఏఆఔ దివాళా తీస్తుందని ప్రచారం చేశారు. కానీ, హెచ్ఏఎల్ సరికొత్త రికార్డులు సృష్టించింది. అత్యధిక ఆదాయం ఆర్జించింది. ఎల్ఐసీ ప్రైవేటీకరణ చేస్తే నాశనం అవుతుందని, దివాళ తీస్తుందని ప్రచారం చేశారు. ఎల్ఐసీ ప్రైవేటీకరణతో పేదల డబ్బులు పోతాయని ప్రచారం చేశారు. కానీ, ఎల్ఐసీ పటిష్ట స్థితిలో ఉంది. మొత్తంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుందని ప్రచారం చేశారు. రాబోయే రోజుల్లో భారత్ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో మూడో స్థానానికి చేరుకుంటుంది అని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు.

## మోడీ ఏమైనా దేవుడా..

(మొదటిపేజీ తరువాయి)

ఖర్గే వ్యాఖ్యానించారు. కాగా అవిశ్వాస తీర్మానంపై రెండు రోజులుగా సాగిన చర్చకు ప్రధాని నరేంద్ర మోదీ గురువారం సమాధానం ఇవ్వనున్నారు. మణిపూర్ హింసాకాండపై మోదీ సర్కార్ను దోషిగా నిలబెట్టే ఉద్దేశంతో విపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. అవిశ్వాస తీర్మానం సందర్భంగా జరిగిన చర్చలో విపక్ష నేతలు మోదీ సర్కార్పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మణిపూర్లో భారత మాతను బీజేపీ హత్య చేసిందని, డబుల్ ఇంజిన్ సర్కార్ నిర్వాకం ఇదేనని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ విమర్శించారు. రెండు నెలలుగా మణిపూర్ భగ్గుమంటే ప్రధాని మోదీ కనీసం రాష్ట్రాన్ని సందర్శించలేదని దుయ్యబట్టారు.

## సివిల్స్ అభ్యర్థులకు ఆ సడలింపులు ఇవ్వలేం : కేంద్రం

(మొదటిపేజీ తరువాయి)

రాజ్యసభకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. అభ్యర్థులు పరీక్ష రాసేందుకు ప్రయత్నాల సంఖ్య, వయో పరిమితికి సంబంధించి ప్రస్తుతం ఉన్న నిబంధనల్లో మార్పులు చేయడం సాధ్యం కాదని తేల్చి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన నిబంధనలకు అనుగుణంగానే సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏటా నిర్వహిస్తుందని మంత్రి చెప్పారు. కొందరు అభ్యర్థులు దాఖలు చేసిన రిట్ పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు, డిపార్ట్మెంట్ సంబంధిత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ వ్యక్తం చేసిన అభిప్రాయాలను సిబ్బంది, శిక్షణ శాఖ పరిశీలించిందని.. అయితే, పరీక్ష రాసేందుకు అభ్యర్థులు హాజరయ్యేందుకు ఉన్న అవకాశాలు, వయో పరిమితి విషయంలో ఇప్పటికే ఉన్న నిబంధనల్లో సడలింపులు ఇవ్వడానికి వీలు పడటంలేదన్నారు. అలా గే, సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్ పరీక్షలకు తేదీలు నిర్ణయించడంతో పాటు పరీక్ష కేంద్రాలను యూపీఎస్సీనే నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. సివిల్స్ ప్రిలిమ్స్ 2023 పరీక్ష మే 28న జరగ్గా.. జూన్ 12న ఫలితాలు విడుదల చేసినట్టు మంత్రి వెల్లడించారు. ఈ పరీక్షలో 14,624 మంది అర్హత సాధించారని.. ఫెయిల్ అయిన కొందరు అభ్యర్థులు న్యాయస్థానాలను ఆశ్రయించారని మంత్రి చెప్పారు.

## మూజువాణి ఓటుతో వీగిన అవిశ్వాస తీర్మానం

(మొదటిపేజీ తరువాయి)

తన నివేదికను సమర్పించే వరకు సస్పెండ్ చేయబడతారు. పార్లమెంటరీ కార్యకలాపాల సమయంలో చౌదరి నిరంతరం ఆటంకాలు కలిగిస్తున్నారని, దేశాన్ని, దేశ ప్రతిష్టను కించపరిచారని ప్రహ్లాద్ జోషి ఆరోపించారు. ఇది అలవాటుగా మారింది. పదేపదే హెచ్చరించినప్పటికీ ఆయన తనను తాను మెరుగుపర్చుకోలేదు. తన చర్చల్లో ఎప్పుడూ నిరాధారమైన ఆరోపణలు చేస్తుంటారు. ఆయన దేశాన్ని, దేశ ప్రతిష్టను కించపరుస్తారు. ఎప్పుడూ క్షమాపణ చెప్పరు. అని ప్రహ్లాద్ జోషి అన్నారు.

# సామాన్య భక్తులకే నా ప్రాధాన్యం

(మొదటిపేజీ తరువాయి)

సామాజిక సేవా కార్యక్రమాలు కూడా పెద్ద ఎత్తున నిర్వహించినట్టు చెప్పారు. ఎందరో ధర్మకర్తల మండలి అధ్యక్షులు, కార్యనిర్వహణాధికారులు, కార్యనిర్వాహక అధికారులు, ఉద్యోగుల కృషి, స్వామివారి పట్ల అచంచల భక్తి, విశ్వాసంతో పని చేసినందువల్ల టీటీడీలో మంచి వ్యవస్థ ఏర్పడిందన్నారు. దీన్ని మరింతగా ముందుకు తీసుకుని వెళ్ళి, సనాతన హిందూ ధర్మాన్ని విశ్వవ్యాప్తంగా ప్రచారం చేయడంతోపాటు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేలా తమ ధర్మకర్తల మండలి పనిచేస్తుం దన్నారు. గతంలో తాను ఛైర్మన్గా పనిచేసిన హయాంలో సామాన్య భక్తులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చేలా ఆచరణలో చేసి చూపామన్నారు. స్వామివారి వైభవాన్ని ప్రజల హృదయాల్లో తీర్చిదిద్దేలా వారిలో ఆధ్యా త్మిక వెలుగులు నింపుతామని చెప్పారు. హోదా, అధికారం, తాము ము ఖ్యులమనే భావనతో దేవుడి దగ్గరికి వచ్చేవారిని ఆయన క్షణకాలమైనా చూడక పోతే ఉపయోగం లేదన్నారు. దేశవిదేశాల్లోని హిందువులందరినీ ఏకతాటిపైకి తెచ్చి హిందూ ధర్మాన్ని ప్రచారం చేసేలా టీటీడీ నాయకత్వం వహిస్తుందని చెప్పారు. తాను స్వామివారి సేవకులకు సేవకునిగా పనిచేస్తానని, అధికారం కోసం కాదన్నారు. స్వామివారిని భక్తుల దగ్గరికే తీసుకెళ్లి భక్తిప్రసాదం పంచుతామన్నారు. దళిత గోవిందం గతంలో తా ను ఛైర్మన్గా పనిచేసిన కాలంలో తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి తో పాటు శ్రీదేవి, భూదేవిని దళితవాడలకు తీసుకుని వెళ్ళి అక్కడే క ల్యాణం నిర్వహించి వారికి స్వామివారి ఆశీస్సులు అందజేసే దళిత గో విందం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. శ్రీనివాసకళ్యాణాలు భాగవంతున్నే భక్తుల దగ్గరికి తీసుకుని వెళ్ళి ఆశీస్సులు అందించేలా, స్వామివారి కల్యాణాన్ని వారంతా చూసి ఆనందించేలా శ్రీనివాస కళ్యా ణాలు పెద్ద ఎత్తున నిర్వహించినట్టు చెప్పారు.కళ్యాణమస్తు పిల్లల పెళ్ళి ళ్ళకు అప్పులు చేసి ఆర్థికంగా చితికి పోతున్న పేద, మధ్య తరగతి వర్గా ల వారికి చేయూత నివ్వడానికి కళ్యాణమస్తు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 32వేలకు పైగా జంటలకు స్వామి వారి సమక్షంలో పెళ్ళి చేసి ఆయన ఆశీస్సులు అందింపజేశామని, తద్వా రా మత మార్పిడులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నించామని వివరిం చారు. అందరికీ అన్నప్రసాదం 2006కు ముందు తిరుమలలో స్వామివా రి దర్శనం చేసుకున్న భక్తులకు మాత్రమే అన్నదానంలో భోజనం చేసే అవకాశం ఉండేదన్నారు. తమ హయాంలో దర్శనంతో సంబంధం లే కుండా కొండ మీదకు వచ్చిన ప్రతి భక్తుడు రెండు పూటల కడుపు నిం డా భోజనం చేసే అవకాశం కల్పించామన్నారు. నాలుగుమాడ వీధుల్లో పాదరక్షలు నిషేధం తిరుమల ఆలయ పవిత్రతను కాపాడటానికి నాలుగుమాడ వీధుల్లో పాదరక్షలతో ప్రవేశాన్ని నిషేధించినట్టు తెలిపారు. చం టిబిడ్డ తల్లులకు మహాద్వారం పక్క నుండి ఆలయ ప్రవేశం చంటిబిడ్డల తో స్వామివారి దర్శనానికి వచ్చే తల్లులు క్యూ లైన్లలో చాలా ఇబ్బందిప డే వారని, దీన్ని గమనించి చంటిబిడ్డతో పాటు తల్లికి మహాద్వారం పక్కన కుడివైపు నుండి ప్రత్యేక లైన్ ద్వారా ఆలయంలోకి వెళ్ళేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. పౌర్ణమి గరుడ సేవ బ్రహ్మోత్సవాల లో విశిష్ట మైన స్వామివారి గరుడ సేవను భక్తులు చూసి తరించడానికి ప్రతి పౌర్ణమికి నాలుగు మాడ వీధుల్లో స్వామివారి గరుడ సేవ జరిపేలా నిర్ణయం తీసుకున్నామన్నారు.ఎస్వీబీసీ శ్రీ వేంకటేశ్వర స్వామివారి కీర్తి ని, సనాతన హిందూ ధర్మాన్ని విశ్వవ్యాప్తంగా ప్రచారంచేయడం కోసం శ్రీ వేంకటేశ్వర భక్తి చానల్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎస్వీ వేద విశ్వవిద్యాలయం వేద పరిరక్షణకు టీటీడీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయించడంలో కీలక పాత్ర పోషించానని, అప్పటి గవర్నర్ రామేశ్వర్ ఠాకూర్తో అనేక సార్లు చర్చించి అనుమతులు మంజూరు చేయించామని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సంపూర్ణ సహకారంతో విశ్వ విద్యాలయం ప్రారంభించామన్నారు. 108 అడుగుల అన్నమయ్య విగ్రహం శ్రీ వేంకటేశ్వర స్వామివారిపై 32వేల సంకీర్తనలు రచించిన శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల 600 జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన జన్మస్థలానికి సమీపంలో ఉన్న రాజంపేటలో 108 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయిం చామన్నారు. అదేవిధంగా శ్రీవారి ఆలయంలోని శాసనాలను వెలుగులోకి తెచ్చిన శ్రీ సాధు సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి విగ్రహాలతోపాటు మాతృశ్రీ తరిగొండ వెంగమాం బ ప్రాజెక్టును ప్రారంభించి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అర్చక శిక్షణ ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లోని ఆలయాల్లో అర్చ కులుగా పనిచేస్తున్న వారికి శ్వేత ఆధ్వర్యంలో అర్చక శిక్షణ కార్యక్రమా న్ని ప్రారంభించామన్నారు. ఉద్యోగులకు ఇంటిస్థలాలు గతంలో తాను టీటీడీ ఛైర్మన్గా ఉన్న సమయంలో ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖ ర రెడ్డి ద్వారా ఉద్యోగులకు ఇంటి స్థలాలు ఇచ్చామన్నారు. ఇప్పుడు కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో ఉద్యోగులకు ఇంటిస్థలాలు ఇప్పిస్తామని ఆయన తెలిపారు. మీడియా సమావేశంలో శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, జెఈవోలు శ్రీమతి సదా భార్గవి, వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సర్పంచ్‌ల ఆత్మహత్యలు

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిన నిధులను జగన్ సర్కార్ దారిమళ్ళించడం దారుణమని మండిపడింది. ఈ మేరకు సర్పంచ్‌లతో కలసి రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలకు దిగింది. రాష్ట్రంలో సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి విమర్శలు గుప్పించారు. పంచాయతీల్లో నిధులు లేక అప్పులు చేసి సర్పంచ్‌లు పని చేస్తున్నారని తెలిపారు. సర్పంచ్‌లు నిధులు రాక ఆత్మహత్యలు చేసుకున్న పాపం ప్రభుత్వానిదే అని ఆరోపించారు. చిన్న చిన్న కాంట్రాక్టర్లు కూడా చేసిన పనులకు నిధులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఈ ఆత్మహత్యల పాపం జగన్మోహన్ రెడ్డిది కాదా అని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధమైన సర్పంచ్ వ్యవస్థను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. కేంద్రం పంచాయతీలకు ఇచ్చే నిధులు పక్కదారి పట్టిస్తున్నారన్నారు. సర్పంచ్‌లకు అన్యాయం చేస్తున్నారని బీజేపీ గళం విప్పిన తరువాత వెయ్యి కోట్లు విడుదల చేస్తున్నట్టు చెప్పారన్నారు. రూ.600కోట్లు విద్యుత్ బిల్లుల కోసం ఆపడం దారుణమని మండిపడ్డారు. మహాత్మాగాంధీని కూడా అవమానపరిచే విధంగా జగన్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. వైసీపీ సర్పంచ్‌లు కూడా బయటకు వచ్చి గళం విప్పుతున్నారని తెలిపారు. సర్పంచ్‌ల ఆందోళనకు జగన్ ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. సర్పంచ్‌లు ఆందోళనకు జనసేన మద్దతు ఇచ్చినందుకు పవన్ కళ్యాణ్‌కు పురందేశ్వరి కృతజ్ఞతలు తెలియజేశారు. జగనసేన ఆధ్వర్యంలో కలసి ధర్నాలకు దిగారు. గత నాలుగు సంవత్సరాల నుంచి వైసీపీ చేస్తున్న అరాచకాలు చాలా ఉన్నాయని.. అందులో పంచాయత్ రాజ్ వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలు ఎక్కువగా ఉన్నాయని మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరి వ్యాఖ్యలు చేశారు. గురువారం గ్రామ పంచాయితీ నిధులు, సర్పంచుల హక్కుల పరిరక్షణకై వైసీపీ ప్రభుత్వంపై విజయవాడ ధర్నా చౌక్‌లో మహా నిరసన చేపట్టారు. నిరసనలో మాజీ రాజ్యసభ సభ్యుడు సుజనా చౌదరి, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వైవిబి రాజేంద్ర ప్రసాద్, జనసేన నేత పోతిన మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుజనాచౌదరి మాట్లాడుతూ.. రాజ్యాంగం రాసినప్పుడు తెలియలేదు ఇలాంటి జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చి పంచాయత్ రాజ్ వ్యవస్థను అస్తవ్యస్తంగా చేస్తారని అని అన్నారు. రాష్ట్రానికి వచ్చిన కేంద్ర నిధులు అనేక విధాలుగా దారి మళ్లింపులు చేస్తున్నారని మండిపడ్డారు. పంచాయత్ వ్యవస్థకు సమంతరంగా వాలంటీర్ వ్యవస్థను పెట్టారన్నారు. ఇదంతా కూడా ప్రభుత్వానికి సంబంధించిన ప్రైవేట్ వ్యవస్థ అంటూ వ్యాఖ్యలు చేశారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కూడా చాలా విపులంగా చెప్పారు కానీ వాళ్ళు మాత్రం డైవర్ట్ చేసారన్నారు. పంచాయత్ నిధుల గోల్ మాల్‌పై రాజేందప్రసాద్ కేంద్ర మంత్రికి రిప్రెసెంటేషన్ కూడా ఇవ్వటం జరిగిందని సుజనా చౌదరి పేర్కొన్నారు. సర్పంచ్‌లకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించి నిధుల దుర్వినియోగానికి పాల్పడటంపై బీజేపీ మహాధర్నాకు దిగింది. తిరుపతిలో బీజేపీ మహాధర్నాలో జనసేన నేతలు కూడా పాల్గొన్నారు. చాలా కాలం తర్వాత మొట్ట మొదటిసారి బీజేపీతో కలిసి నిరసనలో జనసేన పాల్గొంది. గురువారం బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డితో పాటు, ఉభయ పార్టీల నేతలు తిరుపతి ఆర్డీఓ కార్యాలయం ముందు నిరసన చేస్తూ రాస్తారోకో చేసేందుకు ప్రయత్నించారు. కాగా.. రాస్తారోకోను అడ్డుకున్న పోలీసులు బీజేపీ నేతలను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రస్తుతం పోలీస్‌స్టేషన్‌లోనే నేతలు ధర్నాను కొనసాగిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోలా ఆనంద్‌తో పాటు జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన సహా మరో 50మంది నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సందర్భంగా విష్ణువ ర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. మేమేమైనా ఉగ్రవాదులమా...? పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాలను దెబ్బతీయాలని చూస్తున్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. ఏపీలోని సర్పంచ్‌ల ఖాతాలకు కేంద్ర ప్రభుత్వం 8 వేల కోట్ల రూపాయలను జమచేసింది. సర్పంచ్ లకు కేటాయించిన నిధులను సీఎం జగన్ పక్కదారి పట్టించారు. 13 వేల మంది సర్పంచ్‌లు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారని అంటూ విష్ణువర్ధన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

## తక్కువ వడ్డీకే రుణాలు

(మొదటిపేజీ తరువాయి)

కావాలని పేర్కొన్నారు. వీటన్నింటి మీద సమూల అధ్యయనం చేసి చర్యల కోసం తగిన నివేదిక ఇవ్వాలని సీఎం జగన్ అధికారులను కోరారు. మరోవైపు జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల్లో ప్రొఫెషనలిజం పెంచామని సీఎం జగన్ తెలిపారు. పీఏసీఎస్లు, డీసీఎంఎస్‌లలో కూడా ప్రొఫెషనలిజం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. పీఏసీఎస్‌ల ద్వారా రైతులకు అందించే ఎరువులు, మిగిలిన వాటిలో నాణ్యత చాలా ముఖ్యమని.. కల్తీలకు ఆస్కారం లేకుండా చూడాలని సీఎం చెప్పారు. నవంబర్ నాటికి పీఏసీఎస్లలో పూర్తి స్థాయి కంప్యూటరీకరణ రావాలని తెలిపారు. పీఏసీఎస్‌ల కింద నడిచే పెట్రోలు బంకుల్లో ఎలక్ట్రిక్ వాహనాలకు ఛార్జింగ్ యూనిట్లు కూడా ఏర్పాటు చేయాలని సీఎం జగన్ అన్నారు. అంతేకాకుండా.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థల్లో పీఏసీఎస్లు కీలక పాత్ర పోషించాలని.. కమర్షియల్ బ్యాంకుల కన్నా.. తక్కువ వడ్డీలకే రైతులకు, మహిళలకు వడ్డీలు ఇవ్వాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు. ఈ సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్, సహకారశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, సీఎస్ డాక్టర్ కె.ఎస్. జవహర్ రెడ్డి, వ్యవ సాయం, సహకారశాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవిచౌదరి, ఆర్థికశాఖ కార్యదర్శి కె.వి.వి.సత్యనారాయణ, ఏపీ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఎండీ జి.వీరపాండియన్, అగ్రికల్చర్ స్పెషల్ కమిషనర్ సీహెచ్. హరికిరణ్, కోపరేషన్ అండ్ రిజిస్ట్రార్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీస్ కమిషనర్ అహ్మద్ బాబు, ఆప్కాబ్ ఎండీ ఆర్.ఎస్.రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## శృతి మించిన ఇసుక మాఫియా

(మొదటిపేజీ తరువాయి)

పాదయాత్ర కొనసాగుతోంది. గురువారం ఉదయం చంద్రాజుపాలెం నుంచి 180వ రోజు పాదయాత్రను యువనేత ప్రారంభించారు. ఈ క్రమంలో పెదకూరపాడు నియోజకవర్గంలో వైసీపీ నేతల ఇసుక తవ్వకాలపై లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బందిపోట్లను తలదన్నేలా ఇసుక మాఫియాల ఆగడాలు!. రాష్ట్రంలో వైసీపీ ఇసుకాసురులకు కోర్టు తీర్పులంటే లెక్కలేదు. పెదకూరపాడు నియోజకవర్గం కందిపాడు శివార్లలో వైసీపీ నేతలు యథేచ్ఛగా ఇసుక తవ్వి తరలిస్తున్న లారీలు నా కంటపడ్డాయి. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇసుక తవ్వకాలు ఆపేయాలని ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తూ వైసీపీ మాఫియాలు యథేచ్ఛగా ఇసుక దోపిడీకి తెగబడుతున్నాయి. జలగన్న పాలనలో అంబేద్కర్ రాజ్యాంగం, చట్టాలకు విలువలేదు. వైసీపీ దొంగలకు తెలిసిందల్లా అందినకాడికి దోచేయడం, తాడేపల్లి ప్యాలెస్ ఇచ్చిన టార్గెట్ పూర్తిచేయడమేనంటూ లోకేశ్ వ్యాఖ్యలు చేశారు. లోకేశ్ వెంట కన్నా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే సత్తెనపల్లి తెలుగు దేశం రాజకీయం కొలిక్కి వచ్చినట్లే కనిపిస్తోంది. కన్నా లక్ష్మీనారాయణకు బాధ్యతలు అప్పగించటాన్ని వ్యతిరేకించిన కోడెల శివరాం లోకేష్ సమక్షంలో కన్నా తో కలసి పాదయాత్రలో పాల్గొన్నారు.



## టికెట్ల ధరల పెంపుపై అనుమతి లేనట్లే

- భోళా శంకర్ సినిమా టికెట్ల ధరల పెంపుపై సత్య దూర ఆరోపణలు చేస్తున్నారు

అమరావతి, ఆగస్టు 10 (మనం న్యూస్): భోళాశంకర్ సినిమా టికెట్ రేట్ల పెంపు వివాదం ఏపీలో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. భోళాశంకర్ సినిమా టికెట్ రేట్లను పెంచమని ప్రభుత్వాన్ని మేకర్స్ కోరారు. అయితే సరైన డాక్యుమెంట్స్ ఇవ్వలేదనే కారణంతో ఏపీ ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి ఏపీ సర్కారు ఓ ప్రకటన చేసింది. టికెట్ల ధరల పెంపుకు సంబంధించి సర్కారు నిర్ణయించిన సుమారు 11 పత్రాలను చిత్ర నిర్మాతలు సమర్పించాల్సి ఉంటుంది. అయితే, ఇప్పటికీ ఇవి తమకు అందలేదని వెల్లడించింది. ఈ నేపథ్యంలో సినిమా టికెట్ల ధరల పెంపుకు సంబంధించి అనుమతి లేనట్లేనని తెలిపింది. మరోవైపు ఈ అంశంపై ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ స్పందించారు. ఈ నెల 2న టికెట్ రేట్లు పెంచమని దరఖాస్తు ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం వివరణ డాక్యుమెంట్స్ అడిగింది, అవి ఇవ్వలేదని పేర్కొన్నారు. రూ.101 కోట్లతో సినిమా నిర్మాణం జరిగిందని చెప్పారని.. జీఎస్టీ, బ్యాంక్ స్టేట్మెంట్ లు, వర్క్ ఇన్ ప్రోగ్రెస్, ఇన్ కం ట్యాక్స్ రిటర్న్స్, షూటింగ్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ వివరాలు ఇవ్వలేదని మంత్రి చెప్పారు. 12 అంశాలపై ప్రభుత్వం క్లారిటీ అడిగిందని.. చిత్ర యూనిట్ వివరణ ఇవ్వలేదని పేర్కొన్నారు. చిరంజీవి ప్రభుత్వం మీద చేసిన కామెంట్స్ కి, టికెట్ రేట్స్ పెంపుకు లింకు పెట్టడం దురదృష్టకరమని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ అన్నారు. బడ్జెట్ పై రుజువులు తెలుసుకున్న తర్వాత ధరలు పెంచడం ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. జగన్ పై ఎవరి ప్రేరణతో కామెంట్ చేస్తున్నారని ఆయన అన్నారు. గతంలో చిరంజీవి సినిమా వాల్తేరు వీరయ్యకి రేట్లు పెంచామని.. సినిమాలను రాజకీయాల్లోకి తీసుకువచ్చి ఎవరి ప్రయోజనం కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు. భోళా శంకర్ ను రాజకీయంగా వాడుకునే ప్రయత్నం విరమించుకుంటే మంచిదని మంత్రి వేణుగోపాల్ కృష్ణ అన్నారు.

## వచ్చేది టిడిపి ప్రభుత్వమే

(మొదటిపేజీ తరువాయి)

పరుగెడుతున్నాయి. ప్రజల్లోచైతన్యం వచ్చింది. జగన్‌ను భరించే ఓపిక ప్రజలకు లేదు. తిరగపడతాం.. అడ్డొస్తే తొక్కుకుంటూ పోతాం. ఒక్క అవకాశం అని జగన్‌కు అవకాశం ఇచ్చారు. కానీ జగన్ ప్రజలకు నరకం చూపించారు. టీడీపీని చూసి వైసీపీ భయపడుతోంది. భయపడి టీడీపీ అధినేత చంద్రబాబుపై కేసు పెట్టారు. జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి అని హెచ్చరించారు.

**కోడికత్తి కేసు నిందితుడిని చంపేసి ఆ నేరం నాపై వేస్తారేమో: బాబు**

మతి స్థిమితం లేని ముఖ్యమంత్రి.. కోడికత్తి కేసు నిందితుడిని చంపేసి ఆ నేరాన్ని తనపై నెడతారేమోనని తెలుగుదేశం అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. తాను హత్యా రాజకీయాలు చేయనని, అలా చేసే వారిని భూ స్థాపితం చేస్తానని హెచ్చరించారు. 'సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి' కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా కొత్తూరు బహిరంగ సభలో మాట్లాడిన చంద్రబాబు.. తనకు వస్తున్న ప్రజాధరణ చూసి జగన్ గుండె ఆగిపోవడం ఖాయమన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని చెప్పిన మాటను మరిచి.. రూ.5వేల వాలంటీరు ఉద్యోగం ఇచ్చి, వారితో తప్పుడు పనులు చేయిస్తున్నారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పరిశ్రమలు, పెట్టుబడులు పరుగెత్తుకొస్తాయని చంద్రబాబు అన్నారు. వంశధార– నాగావళి నదుల అనుసంధానంతో పాటు గోదావరి నీటిని ఉత్తరాంధ్రకు తెచ్చి ఈ ప్రాంతం రుణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా 8లక్షల ఎకరాల ఆయకట్టుకు లబ్ధి చేకూరనుందన్నారు. తెదేపా హయాంలో ఫేజ్ -1కు రూ.2,022 కోట్లతో పరిపాలనా అనుమతులు తెచ్చామని గుర్తుచేశారు. వైకాపా హయాంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉందని ధ్వజమెత్తారు. పోలవరం ప్రాజెక్టుపై బఫూన్లు మాదిరిగా మంత్రులు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

## విశాఖ రుణం తీర్చుకోలేనిది

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించిన బహిరంగ సభలో జనసేనాని మాట్లాడారు. రాష్ట్రాన్ని నాశనం చేయడానికి ఒక్కడు చాలు. సీఎం జగన్‌కి, వైసీపీ గూండాలకు భయపడొద్దు. జగన్‌కి మేం బానిసలం కాదు.. మేము నీకెందుకు భయపడతాం. నేను ప్రాణాలకు తెగించి రాజకీయాల్లోకి వచ్చా. పొట్టి శ్రీరాములను గుర్తు పెట్టుకోవడం లేదు.. రాష్ట్రమంతా దోచుకు న్నవారి వైఎస్ విగ్రహాలు ఉన్నాయి. సీఎం కావాలని నేను అనుకుంటే సరిపోదు.. మీరు అనుకోవాలని అభిమానులకు, కార్యకర్తలకు జనసే నాని పిలుపునిచ్చారు. 2019 ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేయొద్దని చెవిలో ఇల్లు కట్టుకొని చెప్పాను వినలేదు. నేను ఎన్నికల్లో ఓడిపోయినా.. తర్వాత విశాఖ నాకు జీవం పోసింది. విశాఖ రుణం తీర్చుకోలేనిది. జగన్ అన్ని అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారు. తెలంగాణ రావడానికి జగన్ ఒక కారకుడు. రుషికొండను తవ్వేసారు.. అలలు రాకుండా కాపాడుతాయి. ఎర్రమట్టి దిబ్బలు నాశనం చేశారు. మీకు ధైర్యం కావాలంటే పవన్, జనసేన వైపు చూడండి. రాష్ట్రంలో 30 వేల పైగా మహిళలు మిస్సింగ్ ఆయారు. కేంద్ర నివేదికలు ఆధారంగానే నేను చెప్పాను. ఏపీ గంజాయికి అడ్డాగా మారింది. హత్య చేసి శవాన్ని ఎమ్మెల్సీ డోర్ డెలివరీ చేశారు. ఎంపీ కుటుంబ సభ్యుల్ని ఒక రౌడీ కిడ్నాప్ చేశారు.. కానీ ఏమీ చేయలేక పోయారు. కరెంట్, పెట్రోల్ చార్జీలు పెంచారు. చెత్త మీద పన్ను వేశారు. ఎంత సేపు మూడు పెళ్లిళ్లు చేసుకున్నానని అంటారు. వలంటీర్ల మీద నాకు ద్వేషం లేదు. మీ చేత జగన్ తప్పులు చేయిస్తున్నారు. ప్రజల డేటా హైదరాబాద్ వెళ్లి పోతుంది. మీకు రూ.5 వేలు ఇస్తున్నారు. కానీ నేను ఇంకో రూ.5వేలు ఇవ్వాలని అనుకునేవాడిని. వలంటీర్లు చేస్తుంది చట్టవిరుద్ధం. కొంత మంది వలంటీర్లు అక్రమాలకు, మోసాలకు పాల్పడ్డారు. జగన్‌తో చాలా డేంజర్.. అందరూ గ్రహించాలి. జగన్.. అన్నా, అక్కా అని పిలిపించుకున్న అధికారులంతా జైల్లో ఉన్నారు. మహిళలు లేకుండా నేల లేదు.. రాజ్యాంగం లేదు. దయ చేసి జగన్ ట్రాప్‌లో అధికారులు పడవద్దని పవన్ కోరారు

**జనసేనలో చేరిన మాజీ మంత్రి.. పవన్ సమక్షంలో చేరిక**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విశాఖలో పర్యటిస్తున్నారు. మూడో విడత వారాహి యాత్రలో పాల్గొనేందుకు వెళ్లారాయన. రెండు విడతలు విజయవంతంగా పూర్తి చేసుకుని.. మూడో విడత యాత్ర నేటి నుంచి ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా.. అక్కడికి చేరుకున్న పవన్ కళ్యాణ్ కలిసిన మాజీ మంత్రి పడాల అరుణ జనసేనలో చేరారు. పవన్ కల్యాణ్ సమక్షంలో ఆమె జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి పవన్ కల్యాణ్ నాయకత్వం అవసరమని తెలిపారు. యువతకు మేలు చేసే పవన్ నిర్ణయాలు, ఆలోచనలు తనకు నచ్చాయని చెప్పారు. ఈ కారణం వల్లే తాను జనసేనలో చేరానని ఆమె పేర్కొన్నారు. గజపతినగరం నుంచి పడాల అరుణ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1989, 1994, 2004 ఎన్నికల్లో టీడీపీ తరపున గెలుపొందారు. 2009 ఎన్నికల్లో ఆమె ఓడిపోయారు. చంద్రబాబు హయాంలో మంత్రిగా కూడా పని చేశారు. అయితే పార్టీలో తనకు ప్రాధాన్యత లభించడం లేదంటూ రెండేళ్ల క్రితం ఆమె టీడీపీకి రాజీనామా చేశారు. కొన్ని రోజుల క్రితం మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పవన్‌ను అరుణ కలిశారు.

# టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షునిగా భూమన కరుణాకర్‌రెడ్డి ప్రమాణస్వీకారం

తిరుమల,ఆగస్ట్ 10, మనం న్యూస్: టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షుడిగా భూమన కరుణాకర్‌రెడ్డి గురువారం ఉదయం శ్రీవారి ఆలయంలో పదవీ ప్రమాణస్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలో ని గరుడాళ్వార్ సన్నిధిలో టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి భూమన కరుణాకర్ రెడ్డి తో ప్రమాణ స్వీకారం చేయించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వా రా వచ్చిన భూమనకు మహాద్వారం వద్ద ఈవో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం భూమన కరుణాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆ తరువాత శ్రీ వకుళామాత, శ్రీ విమాన వేంకటేశ్వరస్వామి, సబేరా, శ్రీభాష్యకార్ల సన్నిధి, శ్రీ యోగ నరసింహస్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండి తులు వేదాశీర్వచనం చేశారు. టీటీడీ ఈవో శ్రీవారి తీర్థప్రసా దాలు, చిత్రపటం అందించారు. అంతకు ముందు ఆయన తిరుపతిలోని శ్రీతాళ్ల పాక గంగ మ్మను దర్శించుకున్నారు. అ లిపిరిలో నిసప్త గోప్రదక్షిణ మందిరా న్నిదర్శిం చిగో పూజలో పాల్గొని పాదాల మండ పంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. తిరుమలలో శ్రీవరాహ స్వామిని కూడా దర్శించుకున్నా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు రోజా, అంబటి రాంబాబు, ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జంగా లపల్లి శ్రీనివాసులు, జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీనివాసులు, జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మాం, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## పెద్దూరు గ్రామపంచాయతీలో వార్డుకి 4 నామినేషన్లు



రామకుప్పం, ఆగస్టు 10, మనం న్యూస్ : రామకుప్పం మండలం 89 పెద్దురు గ్రామపంచాయితీ 6 వార్డుకి 9,10 తేదీల్లో 4 నామినేషన్లు వేసినట్లు రిటర్నింగ్ అధికారి వెంకటరమేష్ వెల్లడించారు 89 పెద్దూర్ గ్రామపంచాయతీకి సంబంధించి 6 వ వార్డుకి ఉప ఎన్నిక జరుపబడును దీనికి సంబంధించి ఈరోజు 3 నామినేషన్ దాఖలు చేయబడింది. నామినేషన్ వేసిన వారి పేరు: 1.సి గోవిందప్ప తండ్రి చిన్న రాజులు 89పెద్దూరు గ్రామం,2. విజయ్ కాంత్ తండ్రి రాజేంద్ర 89 పెద్దూరు,3. మణికంఠ తండ్రి హనుమంతు నానియాల గ్రామాల నుండి ఈరోజు నామినేషన్లు దాఖలు చేశారు.నిన్న ఈరోజు మొత్తం04 నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి శ్రీ వెంకట రమేష్ గారు తెలియజేశారు.

## రోడ్డు కావాలి మోహిత్ రెడ్డి అన్న

- తాటి కోన గిరిజన విద్యార్థులు వేడుకోలు!



చంద్రగిరి, ఆగస్టు 10, మనం న్యూస్ : మండల పరిధిలోని దోర్నాకంబాల పంచాయతీలో రోడ్డు కావాలి మోహిత్ రెడ్డి అన్న. తాటి కోన గిరిజన ఎస్టీ కాలనీ ప్రజలు మరియు విద్యార్థులు వేడుకోలు.! తాటి కోన గ్రామంలో 108 కుటుంబాలు 350 మంది ప్రజలు ఉన్నారు. తమ పిల్లలు చదువుకునేందుకై పాఠశాలకు వెళ్లాలి రోజు నాలుగు కిలోమీటర్లు నడవాలంటే మోకాళ్ళ లోతు గుంతలు, మిట్టలుగా ఉంది. వర్షాకాలంలో తాటి కోన నుంచి రావాలన్న వర్షపు నీరు నిల్వతో రోగాలు బారిన పడి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాము, రోడ్లు లేక ఈ మార్గంలో ఆటో బోల్తా పడి పలువురికి గాయాలయ్యాయి. ఈ క్రమంలో పలుమార్లు అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి విన్నవించుకున్నట్లు స్థానికులు పత్రిక ముఖంగా వెల్లడించారు. స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు వైకాపా చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కోసం తాటి కోన గిరిజనులు వారి పిల్లలు రోడ్డు కోసం ఎదురుచూపులు.

## విజలాపురం పిహెచ్‌సి ద్వారా జాతీయ నులిపురుగులు దినోత్సవం



రామకుప్పం, ఆగస్టు 10, మనం న్యూస్ : రామకుప్పం మండలం విజలాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం భాగంగా విజలాపురం కె. జి బి. విపాఠశాల విద్యార్థులకు నులిపురుగలు నివారణ కోసం ఆల్బెండో మందు బిళ్ళలు ఇచ్చారు ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడతూ పిల్లలందరూ తప్పకుండా ఆల్బెండోజోల్ మందు బిళ్ళలు వేసుకోవాలన్నారు దీనివల్లా రక్తహీనతతో పాటు ఇతరవ్యాదులు రాకుండా ఉంటుందన్నారు పిల్లలందరూ తప్పకుండా చేతులను శుభ్రంగా కడుకోవాలన్నారు ఈ రోజు 4087 మంది పిల్లలకు ఆల్బెండో మాత్రలు వేశామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి డాక్టర్ సం దీప్ డాక్టర్ సాధియా మరియు మండల వై. సి. పి కన్వీనర్ బాబురెడ్డి ఎం.పి.పి. సుబ్రహ్మణ్యం ఎం. పి. తి. సి వెంకట్రామేగౌడు పాఠశాల విద్యాకమిటి ఛైర్మెన్ రత్నప్ప హెచ్. ఏబాలు పాటశాల ఉపాధ్యాయులు వైద్యాసిబ్బంది పాల్గొన్నారు

## ప్రకృతి వ్యసాయ పద్ధతులపై ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణా



రామకుప్పం, ఆగస్టు 10, మనం న్యూస్ : రామకుప్పం మండలం సింగసముద్రం గ్రామ పంచాయితీ జీడుమాకులపల్లిలో గురువారం ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణా కార్యక్రమం జరిగింది జీడుమాకులపల్లి గ్రామ రైతు మురుగేష్ తమ 20 సెంట్లు వ్యవసాయ పొలంలో సంవత్సరం అంతా రోజూ డబ్బులు వచ్చే సాగుపై అనంతపురం మెంటర్ లక్ష్మి కాంత్ రామకుప్పం మండల్ మెంటర్ కె. ఎం వెంకటరమణ రామకుప్పం మరియు కుప్పం మండలం ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వీరు మాట్లాడతూ ఈ విదానంతో వ్యవసాయం చేయడం వల్లా రైతులకు ఖర్చులు తగ్గుతుంది భూసారం పెరుగుతుంది చీడపీడలు నివారణ మంచి పోషక విలువలు కల్గిన ఆహారం లభించి మనవులకు ఆరోగ్యం పెరుగుతుందన్నారు ఈ విధానంతో 20 సెంట్లు భూమిలో 15 రకాలు పంటలు అవిసె ముల్లంగి బీటురోటు క్యాబేజి గోరుచిక్కుడు బెండ అలసంద ముల్లంగి మొక్కజొన్న కొత్తిమిర చిరికూర పాలకూర మెంతేఆకు టమోటా మిర్చి వంగ బంతి వంటివి సాగుని జీవామృతంతో విత్తన శుద్ధి చేసి ఘన జీవామృతం వేస్తూ వ్యసాయ సిబ్బందికి డెమో చేసి చూపించారు ఈ కార్యక్రమంలో రెండు మండలాలు మెంటర్లు యూనిట్ ఇంచార్జీలు ఐ. సి. ఆర్. పి లు పార్మర్ సైన్టిస్టులు రైతులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధి రంగాలలో వెనుకపడుతున్న యువత

- యువతి యువకులు అన్ని రంగాలలో రాణించాలి
- మెగా ఇంపాక్ట్ సదస్సు లో వక్తలు



తిరుపతి, ఆగష్టు 10, మనం న్యూస్: ఉద్యోగ ఉపాధి రంగాలలో యువత వెనుకబడుతున్నారని, చదువులో మాత్రం రాణిస్తున్నారని ప్రముఖ నవల రచయిత యండమూరి వీరేంద్రనాథ్ పేర్కొన్నారు. తిరుపతి మహతి ఆడిటోరియంలో డాలర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో మెగా ఇంపాక్ట్ సమస్త నేతృత్వంలో రెండు రోజుల విద్యార్థులకు మనోవికాస శిక్షణ తరగతులలో మొదటి రోజు పలువురు వక్తలు మాట్లాడారు. యండమూరి వీరేంద్రనాథ్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఇంటర్వ్యూలలో ఎలాంటి టెన్షన్ లకు గురి కాకుండా సమయస్ఫూర్తితో ఎదుర్కోవాలన్నారు. చిన్ననాటి నుండి క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ విద్యను అభ్యసించిన వారు ఏనాటికైనా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీ శ్రీ బోదా మయానంద స్వామి మాట్లాడుతూ భారతీయ హిందూ సంస్కృతిలో నియమ నిబంధనలు పాటిస్తూ విజయపరంపర కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు. డాలర్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ డాక్టర్ సిదివాకర్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా సన్మార్గంలో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. జిల్లాలోని యువతి యువకులందరూ అభివృద్ధి పథంలో నడవాలని జిల్లాకు రాష్ట్రానికిమంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలనియువతకు సూచించారు. యువతి యువకులకు చదువుపరంగా క్రీడల్లో తన వంతు సాయం అందించడానికి ఎప్పుడు ఎల్లప్పుడూ ముందు ఉంటానని చెప్పారు. రెండు రోజులపాటు తిరుపతిలో జరుగుతున్న మెగా ఇంపాక్ట్ ఆధ్వర్యంలో ఎందరో మేధావులు వచ్చి నిర్వహిస్తున్న మనోవికాస శిక్షణా తరగతులను ప్రతి ఒక్క యువత మనోవికాస శిక్షణ తరగతులను చిత్తూరు ఉమ్మడి జిల్లాలోని యువతి యువకులు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డాలర్స్ దివాకర్ రెడ్డి కోరారు. సినీ నటులు కేవీ ప్రదీప్ స్వీయ శక్తిసంపన్నతల గురించిఅవగాహన కల్పించారు. ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వర రావు విద్యార్థులకు విజయ మార్గాలను తెలియజేశారు. అంతకుముందు కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మొదటి రోజు కార్యక్రమానికి తిరుపతి కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రెండు రోజుల కార్యక్రమం నిర్వహణకు అవసరమైన అన్ని సౌకర్యాలను డాలర్స్ గ్రూప్ ఆధ్వర్యంలోచేపట్టారు. మొదటిరోజు 2000 మందికి ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి తహా సునీసా బేగం భోజన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ డైరెక్టర్స్ శ్రీధర్, రత్న శేఖర్, నారాయణ ముని లక్ష్మి పలువురు విద్యావంతులు, మేధావులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకి లక్ష ఓట్ల మెజారిటీ తథ్యం

- రాష్ట్ర ఎస్సీ సేల్ ఉపాధ్యాక్షడు మునస్వామి



రామకుప్పం, ఆగస్టు 10, మనం న్యూస్ : రానున్న ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గం ప్రజలు లక్ష ఓట్ల పైగా మెజారిటీ తో గెలిపించడం ఖాయమని గురువారం టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునుస్వామి కుప్పం నియోజకవర్గ సమన్వయం కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్ చంద్రబాబు పి ఏ మనోహర్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ ఎంపీపీ అంజినేయరెడ్డి దీమావ్యక్తం చేశారు రామకుప్పం మండలంలో కుప్పం నియోజకవర్గ తెలుగు యూత్ ఆధ్వర్యంలో ఈనెల 4 నుంచి ప్రారంభమైన సైకిల్ యాత్ర గురువారం ముగిసిన అనంతరం ఉన్సీగాని పల్లి, బల్ల పంచాయతీల్లో జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గత వారం రోజులుగా మండలంలో జరిగిన సైకిల్ యాత్ర కు అనూహ్య స్పందన లభించిందన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలు సాదర స్వాగతం పలికారన్నారు. ముఖ్యంగా మహిళల అడుగడుగునా మంగళ హారతులతో బ్రహ్మరథం పట్టారన్నారు. వైసీపీ అధినేత జగన్ ఒక్క ఛాన్స్ అంటూ అరచేతుల్లో స్వర్గం చూపిన చందంగా చెప్పిన మాటలు నమ్మి ఓట్లేసిన వారు తాము మోసపయామని గుర్తించారని తెలిపారు. అందుకే తాము చేపట్టిన సైకిల్ యాత్రలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని సంఘీభావం తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ అరాచకాలు, అవినీతి, దౌర్జన్యాలు తో విసిగి వేసారిన జనం టీడీపీ అధికారంలోకి వస్తేనే తమ బతుకులు బాగుపడతాయన్న నిర్ణయానికి వచ్చారన్నారు. కుప్పంప్రజలు చంద్రబాబే తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారని తమ భవిష్యత్ తరాలకు బంగారు భవిష్యత్ ఇస్తారని భావిస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబును లక్ష మెజారిటీతో గెలిపించేందుకు వారు సిద్ధంగా ఉన్నారన్నారు.

## మూడు కేసుల్లో 32 ఎర్రచందనం దుంగలు, రెండు కార్లు స్వాధీనం

- ఆరుగురు స్మగ్లర్లు అరెస్టు





తిరుపతి క్రైమ్,ఆగస్ట్ 10, మనం న్యూస్: అన్నమయ్య జిల్లా సానిపాయ రేంజిలో రెండు వేర్వేరు కేసుల్లో 32 ఎర్రచందనం దుంగలు, ఒక కారు, ఒక మోటారుసైకిల్ ను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం. చేసుకున్నారు. ఆరుగురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. రేణిగుంట మండలం కర కంబాడి ప్రాంతంలో ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. మూడు కేసు ల వివరాలను డీఎస్పీ చెంచుబాబు గురువారం వెల్లడించారు. కర్నూలు రేంజి డీఐజీ సెంథిల్ కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ చెంచుబాబు అధ్వర్యంలోని మూడు టీమ్ లు బుధవారం కూంబింగ్ చేపట్టాయి. ఆర్ఐలు సురేష్ కుమార్ రెడ్డి, చిరంజీవులకు చెందిన ఆర్ఎస్ఐలు పి.నరేష్, లింగాదర్ టీమ్‌లు అన్నమయ్య జిల్లా సానిపాయ నుంచి కూబింగ్ చేపట్టారు. రాయవరం సెక్షన్ లోని అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టగా, శేషాచలం ఎక్స్ టెన్షన్ రిజర్వు ఫారెస్టులో కొందరు కారులో ఎర్రచందనం దుంగలను లోడ్ చేస్తూ కనిపించారు. వారిని చుట్టుముట్టి అక్కడు న్న10 ఎర్రచందనం దుంగలు, ఒక కారు, ఒక మోటారు సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి తమిళనాడు తిరువన్నామలై జిల్లా జమునామత్తూరు తాలూకాకు చెందిన టీ.వెంకడేశన్ (26), హరి (46), చిత్తూరు జిల్లా కోట మండలానికి చెందిన కేసీ విజయకుమార్(33)లను అరెస్టు చేశారు. మరో కేసులో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి టీమ్ లోని ఆర్ఎస్ఐ విష్ణువర్ధన్ కుమార్, విశ్వనాథ్ టీమ్‌లు సానిపాయ రేంజిలోని వానరాచపల్లి ఫారెస్టు బీటులో కొంతమంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వారిని హెచ్చరించి చుట్టుముటగా వారు దుంగలను పడేసి పారిపోయారు. అయితే ముగ్గురుని పట్టుకోగలిగారు. వారిని తమిళనాడు తిరువన్నామలై జిల్లా జమునామత్తూరు ప్రాంతానికి చెందిన పొన్నుస్వామి శరత్ (19), చిన్నరాజి పచ్చయప్పన్ (20), నడిపయ్యన్ మణి (50)లను అరెస్టు చేశారు. వీరి నుంచి 22ఎర్రచందనం దుంగలు లభించాయి. రేణిగుంట మండలం కరకంబాడి రోడ్డులోని మామండూరు వద్ద ఆర్ఐ కృపానంద, ఆర్ఎస్ఐ ఆలీ బాషా కూంబింగ్ చేస్తుండగా, టాటా ఇండికా కారు కనిపించింది. దానికి డ్రైవరు, యజమాని ఎవరూ లేక పోవడంతో దానిని స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడుకు చెందిన కార్లకు ఏపీ నెంబర్లు వేసుకుని ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్నట్లు టాస్క్ ఫోర్సు పోలీసులు తెలుసుకున్నారు. ఈ కేసులను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషనులో నమోదు చేయగా, సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ రఫీ విచారిస్తున్నారు. దాదాపు టన్నుకు పైగా ఉన్న ఎర్రచందనం దుంగలు విలువ రూ.50లక్షలకు పైగా ఉంటుందని డీఎస్పీ చెంచుబాబు తెలిపారు. ఆపరేషన్లలో పాల్గొన్న సిబ్బందికి డీఐజీ సెంథిల్ కుమార్ రివార్డులు ప్రకటించారు.

## తాగునీరు సమస్య తీర్చిన సర్పంచ్ మాదమ్మ, సంతోష్



కుప్పం, ఆగస్టు 10, మనం న్యూస్ : కుప్పం మండలం సంబంధించినడుమూరు పంచాయతీ హంసాపురం గ్రామంలో నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని సమాచారం రావడంతో స్థానిక సర్పంచ్ మాదమ్మ సంతోష్ కొత్త మోటారు బిగించి నీటి సమస్యను పరిష్కరించడం జరిగింది అందుకు గాను సర్పం చ్ కు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రులు





తిరుమల, ఆగస్టు 10, మనం న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమలశ్రీ వేంకటేశ్వరస్వామి వారిని గురువారం ఉదయం నైవేద్య విరామ సమయం అనంతరం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు అందులో ప్రధానంగా రాష్ట్ర పర్యాటక సంస్కృతి మరియు క్రీడలు శాఖ మంత్రి ఆర్.కె రోజా మరియు నీటిపారుదల నీటి వనరులు శాఖ మంత్రి అంబటి రాంబాబులు వేరు వేరుగా శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా టీటీడీ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కన్నుల పండువగా శ్రీ కుమార్ స్వామి తెప్పోత్సవం



శ్రీకాళహస్తి, ఆగస్టు 10, మనం న్యూస్ : శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ కుమారస్వామి తెప్పోత్సవం గురువారం కన్నుల పండుగ నిర్వహించారు. విజ్ఞానగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత కుమారస్వామి వారి ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నారద పుష్కరణిలో తెప్పోత్సవం నిర్వహిం చారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయం నుంచి శ్రీ వల్లి దేవసేన కుమారస్వామి వారి ఉత్సవమూర్తులను. ఊరేగింపుగా నారద పుష్కరణికి తీసుకువచ్చారు. అక్కడ స్వామివారికి పూజలు నిర్వహించారు వేద పండితులు వేదమంత్రాలు మధ్య సిద్ధం చేసిన తెప్పపై స్వామి వారిని అధిష్టింప చేసి పుస్కరణిలో తెప్పోత్సవం నిర్వహించారు. స్వామి వారి తెప్పోత్సవం తిలకించెందుకు పటణ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, పాలక మండలి సభ్యులు, ఆలయ అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆటో ఢీకొని ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు



మదనపల్లి క్రైమ్, ఆగష్టు 10, మనం న్యూస్ : ఆటో ఢీకొని ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డ సంఘటన గురువారం సాయంత్రం రామ. సముద్రం మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు. మండలంలోని మూగవాడి గొల్లపల్లికి చెందిన వంశీ (20), సలీం (20) ద్విచక్ర వాహనంలో రామసముద్రం మండలంలోని పైగడ్డకు వెళ్లారు. అక్కడ పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి బైకులో వస్తుండగా మార్గ మధ్యంలోని దాసర్లపల్లి వద్ద ఆటో వేగంగా వచ్చి బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో స్కూటర్లో ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గమనించి రోడ్డుపై పడి ఉన్న బాధితులను 108 వాహనంలో చికిత్సల నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలు కుంటున్నారు. ఘటనపై రామసముద్రం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఇంటింటి సర్వే వంద శాతం పూర్తి కావాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులను ఆదేశించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

చిత్తూరు, ఆగస్టు 10,మనం న్యూస్ : ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024లో భాగంగా ఇంటింటి సర్వే వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు.గురువారం విదయం అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా పురోగతిపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఎక్స్ అఫిషియో కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, జేసి పి.శ్రీనివాసులు, డిఆర్ ఓ యన్. రాజశేఖర్, ఎన్నికల విభాగం అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా కోసం చేపట్టిన ఇంటింటి సర్వే పురోగతిపై జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఫారం 6 కొత్త ఓటర్లకు 18 సంవత్సరాల నిండిన వారికి ఇవ్వాలని, ఫారం 8 చిరునామా మార్పులు కొరకు ఇవ్వాలన్నారు. ఓటర్లు తొలగింపు సంబంధించి ప్రొసీజర్ ప్రకారం జాగ్రత్తగా చేయాలన్నారు. అలాగే పలు అంశాలపై అందుకు సంబంధించిన కార్యాచరణపై. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఈఆర్ ఓలు, ఏఈఆర్ ఓలకు దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమీషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల అధికారికి తెలిపారు. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024ను ఎలాంటి పెండింగ్ లేకుండా ఇంటింటి సర్వేని వేగవంతం చేస్తున్నామని వివరించారు. జిల్లాలో 5,60,676 కుటుంబాలు ఉన్నాయని, అందులో 4,09,681 కుటుంబాలను డోర్ టు డోర్ బి యల్ ఓలు, బియల్ ఏ లు వెళ్ళి వేరిఫికేషన్ చేయడం జరిగిందని తెలి పారు. 77,155 కుటుంబాల బి యల్ ఓలు యాప్‌లో అప్ లోడు చేయడం జరిగిందని తెలిపారు. 5517 కొత్త ఓటర్లను గుర్తించి అందులో 4661 మంది నుంచి ఫారమ్స్ ను తీసుకోవడం జరిగిందని తెలిపారు.10 ఓట్లు ఉన్న 5664 కుటుంబాల ను గుర్తించి,అందులో 4022 కుటుంబాలను వేరిఫికేషన్ చేయడం జరిగిందని,2572 ఫారమ్స్ తీసుకోవడం జరిగిందని తెలిపారు. 100 సంవత్సరాలు పై బడిన 104 మంది ఓటర్లును గుర్తించి వేరిఫికేషన్ చేయడం జరిగిందని తెలిపారు. 6,7,8 ఫారం ద్వారా వచ్చినవి, ఆఫ్‌లైన్ నుండి ఆన్‌లైన్‌లో అప్‌లోడు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే జిల్లాలో ఫారమ్ 6 ఫారమ్-7, ఫారమ్-8 పెండిన్సిలపై, గ్రీవెన్స్ ల పరిష్కారాల గురించి వివరించారు. కొత్తగా ఓటు నమోదుకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 18-19 వయస్సులో ఉన్న వారు, ట్రాన్స్ జెండర్లు, నిరాశ్రయుల జాబితాను తయారీలోను ప్రత్యేక దృష్టి సారించాలని సంబందిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని,బుధవారం నాడు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకుల తో సమావేశము నిర్వహించి వారికి పూర్తి సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సిఈఓ ప్రభాకర్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పరివీన బేగం, ఎలక్షన్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## ప్రాణాంతకమైన నులిపురుగును నివారిద్దాం

- డాక్టర్ శశికళ



చిన్నగొట్టిగల్లు, ఆగస్ట్ 10, మనం న్యూస్: రక్తహీనత బారిన పడేలా చేసే ప్రాణాంతకమైన నులిపురుగును అల్బెండోజోల్ మాత్రలుతో నివా రిద్దామని భాకరాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ వైద్యాధికారి శశికళ అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా డాక్టర్ శశికళ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శశికళ మాట్లాడుతూ వానపాము కు మాదిరికరంగా ఉండే నులిపురుగు మనిషి ప్రేగులలో అంటిపెట్టుకొని ఉండే పరాన్న జీవి అన్నారు. రక్తహీనత బారిన పడేలా చేయడానికి నులిపురుగు ప్రధాన కారణమన్నారు. రక్తహీనత వల్ల ఎనీమియా వంటి వ్యాధి భారీన పడాల్సి వస్తుందన్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోకపోవడం వల్ల రక్తహీనత బారిన పడి ప్రసవ సమయంలో శిశువుతో పాటు తమ ప్రాణాలను కూడా అర్ధాంతరంగా పోగొట్టుకోవాల్సి వస్తుందని ఆమె తన ఆవేదన వ్యక్తం చేశారు. నులిపురుగును నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చిన్నపిల్లల దశ నుంచే నులిపురుగును నివారించేలాగా ఆల్బెండజోల్ టాబ్లెట్లను పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే 3991 మంది పిల్లలకు గాను 3933 మంది పిల్లలు కు అల్బెండోజోల్ టాబ్లెట్ లను పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్వి సిహెచ్ఓ శేషు కుమారి ఎంపిహెచ్ఈ ఒ అమర్నాథ్ రెడ్డి సూపర్వైజర్ లు సుబ్రహ్మణ్యం,లలిత కుమారి, ఏఎన్ఎం రాధిక ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని, విద్యార్థులకు ఆల్బెండోజోల్ మందు బిళ్ళల పంపిణీ

శాంతిపురం, ఆగస్టు 10, మనం న్యూస్: జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమం లో భాగంగా రాళ్ళబుదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండోజోల్ మందు బిళ్ళలను నులిపురుగలు నివారణ కోసం పంపిణీ చేసి విద్యార్థుల చే వేయించారు.ఈ సందర్బంగా వైద్యాదికారిని డాక్టర్ ఉషారాణి మాటాడతూ పిల్లలందరూ తప్పకుండా ఆల్బెండోజోల్ మందు బిళ్ళలు వేసుకోవాలన్నారు, దీనివల్ల మన శరీరంలో రక్తహీనతతో పాటు ఇతరవ్యాదులు రాకుండా ఉంటుందన్నారు, పిల్లలు ఆరోగ్యంగా ఉండడానికి మంచి అలవాటులను నేర్చుకోవాలని అందులో ముఖ్యంగా పిల్లలందరూ తప్పకుండా చేతులను శుభ్రంగా కడుక్కోవాలి అన్నారు.రాళ్ళబుదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మరియు అంగన్వాడి కేంద్రాలలోని విద్యార్థిని విద్యార్థులు 7336 మందికి గాను 7262 మంది పిల్లలకు ఆల్బెండోజోల్ మాత్రలు వేశామన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉషారాణి,వైద్య సిబ్బంది ఎంఎల్హెచ్పి సుష్మ,అష వర్కర్స్ భగవతి,మునిలక్ష్మి మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేషనల్ డి వార్మింగ్‌డేను ప్రారంభించిన ఎంపిడిఓ గౌరీ



పూతలపట్టు, ఆగస్టు 10, మనం న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా గురువారం నిర్వహించే జాతీయ నులి పురుగులు నిర్మూలన కార్య క్రమం ను పూతలపట్టు ఎంపిడిఓ గౌరీ ఎంపీపీ స్కూల్ నందు ప్రారంభించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీ కృష్ణా రెడ్డి విచ్చేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక డాక్టర్ ప్రవీణ మరియు పాల్గొన్న స్కూల్ టీచర్లు, స్టూడెంట్స్ అందరూ అ ల్బెందాజోల్ మాత్రలు మింగారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస మూ ర్తి కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, నూర్జహాన్, హెల్త్ సూపర్ వైసా ర్, విష్ణు దేవి, విజయ, ఫర్హాన ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రియుడు కోసం ప్రాణాల మీదకు తెచ్చుకున్న యువతి

- విడదీస్తున్నారని మనస్థాపంతో ఆత్మహత్యాయత్నం

మదనపల్లి క్రైమ్, ఆగస్టు 10, మనం న్యూస్ : ఓ మైనర్ యువతి ప్రియుడి కోసం ప్రాణాల మీదకు తెచ్చుకుంది. ప్రియుడి నుంచి విడదీస్తున్నారని భావించి విషం తాగి ఆత్మహత్యా యత్నానికి ఒడిగట్టి ప్రాణపాయ స్థితికి చేరుకుంది. ఆస్పత్రిలో చేరి కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతోంది. అన్నమయ్య జిల్లా మదనపల్లిలో వెలుగు చూసిన ఘటనకు సంబంధించి వివరాలు.. మదనపల్లి బీకే పల్లి కాలనీలో ఉంటున్న 16ఏళ్ల యువతి బెంగళూరు రోడ్డులోని నక్కలదిన్నెతండాకు చెందిన శ్రీనివాసులు నాయక్ (26)ను ఏడాదిగా ప్రేమిస్తోంది. 3 నెలల క్రితం సీక్రెట్గా పెళ్లి చేసుకున్నట్లు సమాచారం. విషయం యువతి తల్లికి తెలియడంతో ఆమె కూతురిని కట్టడి చేసింది. వాల్మీకిపురంలో ఉంటున్న తన ప్రియుడు శ్రీనివాసులు నాయక్ దగ్గరకు తనను వెళ్ళ నీయడం లేదంటూ బుధవారం టు టౌన్ పోలీసులను ఆశ్రయించింది. ఆ యువతి మైనర్ కావడంతో పోలీసులు ఐసిడిఎస్ కు అప్పగించి వారి ద్వారా యువతిని తిరుపతి హోం లో చేర్పించి ఉన్నత చదువులు చదివేందుకు తల్లిదండ్రులతో మాట్లాడారు. గురువారం పోలీస్ స్టేషన్ కు వారిని రమ్మని ఆదేశించారు. ధీంతో ఆ బాలిక తనను అందరూ మోసం చేస్తున్నారని భావించి ఇంటి నుండి పారిపోయే ప్రయత్నం చేసింది. దీంతో బాలిక తల్లి, అవ్వ కలసి తాళ్లతో కట్టేసి ఇంట్లో బంధించారు. రాత్రంతా జాగారం చేసినట్లు సమాచారం. గురువారం ఎలాగో తల్లికి తెలియ కుండా ప్రియుడు శ్రీనివాసులు కు ఫోన్ చేసింది. అతను వాల్మీకిపురంలో ఉన్నానని చెప్పడంతో ఇంట్లో నుంచి తప్పించుకుని బయల్దేరింది. అయితే ఏమనుకుందో ఏమో బయల్దేరే ముందే పురుగుల మందు తాగి బస్సు ఎక్కింది. వాయల్పాడు బస్టాండులో బస్సు దిగుతూ పడిపోవడంతో అక్కడ పోలీసులు గమనించి మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు మెరుగైన వైద్యం అందించి పరిస్థితి విషమించడంతో తిరుపతికి రిఫర్ చేయగా రుయాకు వెళ్లారు. ప్రస్తుతం ఆ యువతి ప్రాణపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. మదనపల్లి, వాల్మీకిపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ ఐటిఐ శాంతిపురం నందు జాబ్ మేళా




శాంతిపురం, ఆగస్టు 10, మనం న్యూస్: ప్రభుత్వ ఐటిఐ శాంతిపురం నందు హిండాల్కో కుప్పంకంపెనీ ప్రతినిధులు చే జాబ్‌మేళా నిర్వహించారు.ఈ మేళా నందు ఐటిఐ శిక్షణ విద్యార్థులైన ఫిట్టర్, టర్నర్ మరియు మిషినిస్ట్ ట్రేడ్లు నుండి 35 శిక్షణ విద్యార్థుల పాల్గొనడం జరిగినది. ఇందులో 12 మంది శిక్షణ విద్యార్థులు హిండాల్కో కుప్పంకంపెనీ ఉద్యోగాలకు ఎంపిక య్యారు, మిగిలిన వారిని అప్రెంట్రిషిప్ కు ఎంపిక చేశారు జరిగి నది. ఈ కార్యక్రమంలో హిందాల్కో కుప్పం కంపెనీ నుండి హెచ్ఆ ర్ మేనేజర్ ఆర్ విమల, ఐటిఐ ప్రిన్సిపాల్ జినగేష్ అధ్యా పకు లు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

## వినాయక స్వామి వారి గోసంరక్షణకు రూ.50,116 వేలు, అన్నదానానికి రూ.50,116 విరాళం



కాణిపాకం, ఆగస్టు 10, మనం న్యూస్: శ్రీ స్వామివారి దేవస్థానముకు దేశీయ ఆవు, దూడ విరాళం, మరియు గో సంరక్షణ ట్రస్ట్‌కి 50,116/- రూపాయలు, మరియు నిత్య అన్నదానానికి - 50,116/- రూపాయలు విరాళం, దాత - సుబ్బరాజాన్ , వారి కుటుంబ సభ్యులు, చిత్తూరు వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించిన దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి, మరియు ఈ.వో వెంకటేశు, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అంగన్‌వాడీ పిల్లలకు డివార్మింగ్ మాత్రలు పంపిణీ

- కొటాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక



చంద్రగిరి, ఆగస్టు 10, మనం న్యూస్ : మండల పరిధిలోని కొటాల గ్రామంలో జాతీయ నులి పురుగుల దినోత్సవం నేప థ్యంలో పాఠశాలలో విద్యార్థులు మరియు అంగన్వాడీ కేంద్రాల లో ఉన్న పిల్లలకు కొటాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక డివర్మింగ్ మాత్రలు వేశారు.శుక్రవారం కొటాల మరియు ముం గిలిపట్టు పరిధిలో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, కాలేజీ లను ఆమె పర్యటించి, నులిపురుగులుపై విద్యార్థులకు అవగాహ న కల్పించారు.నులిపురుగుల మాత్రలు వేసుకోవడం ద్వారా పి ల్లల్లో చురుకుదనం కలిగి చదువు పట్ల ఆసక్తి కలుగు తుందని, రక్తహీనతను నివారించవచ్చని తెలుపుతూ, విద్యార్థు లు, చిన్న పిల్లలు పట్ల తల్లులు వ్యక్తిగత శుభ్రతను పాటించాల న్నారు. ఈ కార్యక్రమంలోసి ఈశ్వరయ్య, పిరవణమ్మ, సూప ర్వైజర్లు రఘు, శ్యామల, ఏఎన్ఎంఎస్ లు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం కార్యక్రమంలో డా.ఎం.పవన్ కళ్యాణ్



కుప్పం, ఆగస్టు 10, మనం న్యూస్: కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో గుడుపల్లి కేజీబీవీ లో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా సంస్థ చైర్మన్ సీఈఓ డా.ఎం.పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ క్రీడాపోటీలు నిర్వహించామని తెలిపారు. వాలీబాల్, త్రో బాల్,షూటింగ్ బాల్,కబడ్డీ మరియు పరుగుపందెం నిర్వహించారు. ఈ పోటీల్లో గెలు పొందిన వారికి ఆగస్ట్ 15 న మెడల్స్,ప్రశంసా పత్రాలు మరియు షీల్డ్స్ అందిస్తామని చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవి,సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, కుప్పం ఇంచార్జి శివ శంకర్, పి ఈ టి, సభ్యులు అశోక్,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక స్వామి వారికి వెండి కిరీటం విరాళం



కాణిపాకం, ఆగస్టు 10, మనం న్యూస్ : శ్రీ స్వామి వారికి మూల మూర్తికి వెండి కిరీటం బహుకరణ సుమారు బరువు - 2 కిలోల 500 గ్రాములు, సుమారు విలువ - 2,50,000/- రూపాయలు, దాత - శ్రీ శ్యామ్ సుందర్ రావు, ఎన్ఆర్ఐ (లండన్) వాస్తవ్యులు, వారి కుటుంబ సభ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాబు, మాజీ చైర్మన్ మణి నాయుడు తదితరులు ఉన్నారు.

## వినాయక స్వామివారి సన్నిధిలో ఎమ్మెల్సీ



కాణిపాకం, ఆగస్టు 10, మనం న్యూస్ : శ్రీ స్వామివారి దర్శించుకున్న కడప ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాబు తదితరులు ఉన్నారు.

## కుప్పంలో విద్యుత్ అంతరాయం



కుప్పం, ఆగస్టు 10, మనం న్యూస్ : కుప్పం మండలం సంబంధించి 132/33 విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తులు చేపట్టడం వలన శనివారం అనగా 12.8.2023 ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కుప్పం, గుడిపల్లి మండలంలో గల విద్యుత్ ఉప కేంద్రాలకి విద్యుత్ అంతరాయం ఏర్పడునని రెస్కో ఏడీఈ ప్రభాకర్ తెలియజేశారు.

## కుక్కల దాడిలో జింకని రక్షించిన సర్పంచ్



రామకుప్పం, ఆగస్టు 10, మనం న్యూస్ : రామకుప్పం మండలం పంధ్యాలమడుగు గ్రామపంచాయితీ అటవీ ప్రాంతంలో గురువారం ఒక జింకపై కుక్కలు దాడి చేయగా సర్పంచ్ శ్వేతా రాంబాబు కుక్కలనుండి రక్షించారు పంధ్యాలామడుగు గ్రామపంచాయితీ అటవి ప్రాంతంలో ఉండడంతో గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో ఒక జింక అడవిలో నుండి గ్రామం వైపు రావడడంతో కుక్కలు వెంటాడి గాయపరచడంతో గ్రామస్తులు సర్పంచ్‌కి సమాచారం అందించడంతో సర్పంచ్ వెంటనే వెళ్ళి కుక్కల నుండి రక్షించి ప్రథమ చికిత్స చేసి అటవీ అధికార్లకి తెలియ జేసీ జింకని వారికి అప్పగించినట్లు తెలియజేశారు

## అమరరాజా స్కిల్ డెవలప్‌మెంట్‌కు దరఖాస్తులు అహ్వానం

పూతలపట్టు, ఆగస్టు 10 మనం న్యూస్ : పూతలపట్టు మండల సమీపంలోని పేటమిట్ట వద్దనున్న అమరరాజా స్కిల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో 32వ బ్యాచ్కు అడ్మిషన్లు ఈనెల 17 వ తేది నుంచి జరుగుతాయని ప్రిన్సిపాల్ గురువారం ఒక ప్రక టనలో తెలిపారు. కావున 10వ తరగతి పాస్, ఫెయిల్ అయిన నిరుద్యోగ యువతి, యువకులు 17వతేది ఉదయం 1 0గంట లకు పేటమిట్ట వద్దనున్న అమరరాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు రావాలన్నారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు.

# పారదర్శకంగా వీఆర్ఏల నియామకాలు

- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 10 (మనం న్యూస్) : తెలంగాణలో ఉద్యోగాలు అత్యంత పారదర్శకంగా ఎలాంటి అవతకవకలు, రాజకీయ జోక్యం లేకుండా ప్రతిభ ఆధారంగా రాష్ట్రంలోని 23 వేల మంది విఆర్ ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి శాఖలను కేటాయించి నియామక పత్రాలు అంజేసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలోని సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన నియామక ఉత్తర్వుల జారీ ప్రక్రియకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విఆర్ఏలకు నియామక ఉత్తర్వులను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఏమొస్తుంది, ఎందుకు అడుగుతున్నాము అని 2001లో ఎవ్వరీ అర్థం కాలేదన్నారు. ఎన్నో ఉద్యమాలు, అవమానాలు, బాధలు అనుభవించి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నది ఇలాంటి చారిత్రక రోజు కోసమే అన్నారు. విఆర్ఏలను, ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన ఘనత సిఎం కేసిఆర్కే దక్కిందన్నారు. రాష్ట్రంలో 23 వేల మంది విఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి శాఖలను కేటాయించి నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అతయత వేగంగా ఆర్థిక పురోగతి సాధిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. ఇప్పుడు వనపర్తి జిల్లాలో నియామక ఉత్తర్వులు పొందుతున్న విఆర్ఏలకు శుభాభివందనములు తెలియజేస్తూ ఈ నెల 19న ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. వనపర్తి జిల్లాకు సంగారెడ్డి జిల్లా నుండి 23 మంది, నాగర్ కర్నూల్ జిల్లా నుండి 14 మందితోపాటు 456 మంది ఉన్నారని, ఇందులో 444 మందికి నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలిపారు. 12 మందికి వివిధ కారణాలతో తాత్కాలికంగా పక్కన పెట్టినట్లు తెలిపారు. త్వరలో వీరికి నియామక ఉత్తర్వులు అందజేస్తామన్నారు. డిగ్రీ కలిగిన 93 మంది విఆర్ఏలకు జూనియర్ అసిస్టెంట్ హోదాలో నియామకం చేయగా 48 మందికి రికార్డు అసిస్టెంట్, మిగిలిని వారికి నాల్గో తర గతి ఉద్యోగులుగా నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలిపారు. నియామక ఉత్తర్వులు అందుకున్న వారందరూ వారికి కేటాయించిన శాఖల్లో జాయినింగ్ రిపోర్టు ఇవ్వడం జరుగుతుందన్నారు. అత్యధికంగా 115 మందికి రెవెన్యూ శాఖకు కేటాయింపు జరుగగా తర్వాత స్థానంలో ఇరిగేషన్, మున్సిపల్ శాఖలు ఉన్నాయని తెలిపారు. నియామకం పొంది ప్రభుత్వ ఉద్యోగం పొందిన వారందరూ తమకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ పద్మావతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, విఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు రావుల సంతాపం



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 10 (మనం న్యూస్) : పట్టణంలోని టిడిపి సీనియర్ నాయకులు ఆవుల శ్రీను తల్లి ఆవుల సవరమ్మ, చెన్నారం టిడిపి నాయకులు పులేందర్ తల్లి ఈశ్వరమ్మలు అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు రావుల చంద్రశేఖర్ వారి పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. మృతుల కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని కోరారు. రావుల వెంట నాయకులు బి. రాములు, వెంకటయ్య యాదవ్, నందిమల్ల అశోక్, దస్తగిరి, జమీల్, రవి యాదవ్, ఎం.డి గౌస్, నందిమల్ల రమేష్, కిశోర్ కుమార్ రెడ్డి, వహీద్, బలరాం, చిట్యాల బాలరాజు, కొత్త గొల్ల శంకర్, బి. గోపాల్ తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల భవనం పనుల పరిశీలన



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 10 (మనం న్యూస్) : ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల భవన పనులను జిల్లా గౌరవాధ్యక్షులు వాకిటి శ్రీధర్ కమిటీ సభ్యులతో కలిసి గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే మొదటి విశ్రాంత ఉద్యోగుల భవనం నిర్మాణానికి రాష్ట్ర మంత్రి నిరంజన్ రెడ్డి రూ. 15లక్షలు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల భవనమును రెండు అంతస్తులతో మొట్ట మొదటి భవనం వనపర్తిలో నిర్మించడం గర్వకారణమన్నారు. రాష్ట్రంలో మొత్తం 23వేల పైచిలుకు ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు ఉన్నారని, వీరి సమస్యల పరిష్కారానికి మంత్రి నిరంజన్ రెడ్డి పలుమార్లు సిఎంతో చర్చించి కొన్ని సమస్యలను పూర్తి చేయడం జరిగిందని, మిలిగిన సమస్యలన్నీ త్వరలోనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారని తెలిపారు. ఆర్టీసీ జిల్లా కమిటీ సభ్యులు మంత్రి నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పనులను పరిశీలించిన వారిలో రామ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ చారి, రాఘవరెడ్డి, సహదేవ్ గౌడ్, శ్రీనివాసులు, అంజయ్య, రామచంద్రారెడ్డి, ఉపేందర్, సత్యనారాయణ గౌడ్, గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలి

- కలెక్టరేట్ ఎదుట దేశవ్యాప్త 'మహా పడావు' జాతీయ సమ్మె
- ప్రజా సంఘాల నాయకుల డిమాండ్




నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 10 (మనం న్యూస్) : కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్టియుసి కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను నిరసనిస్తూ దేశ వ్యాప్త 'మహా పడావు' జాతీయ సమ్మెలను జిల్లా కలెక్టరేట్ ఎదుట ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శంకర్, ఐఎన్టియుసి జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి తైలి శ్రీనివాసులు మాట్లాడారు. 2015లో నరేంద్ర మోడీ పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన కనీస మద్దతు ధర హామీని నేటికీ అమలు చేయడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకిన 9ఏళ్లల్లో కార్మిక వర్గాన్ని విచ్ఛిన్నం చేయడానికి నాలుగు లేబర్ కోడులు తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాసిందని విమర్శించారు. ఇందులో భాగంగానే దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రయివేటు పరం చేసిందన్నారు. కనీస వేతన చట్టాలు, జీవోలు అమలు చేయకుండా కార్మికులకు రోజు వారి కనీస వేతనాన్ని రూ. 175లు నిర్ణయించడం కార్మికుల కష్టాన్ని దోచుకోవడమే అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు 2017లో కేంద్ర ప్రభుత్వానికి సూచించినా అమలు చేయకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలు విడనాడకపోతే కార్మికుల ఆగ్రహానికి గురిగాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాగ శ్రీనివాసులు, కొత్త రామస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాల్ రెడ్డి, ఎం. శ్రీనివాసులు, నాగరాజు గౌడ్, జిపి జిల్లా అధ్యక్షులు వెంకటేష్, టిఎస్బిసిఎల్/ఐఎంఎఫ్ఎల్ ఏఐటియుసి యూనియన్ జిల్లా నాయకులు శేఖర్, నాగనయ్య, జీవన్, వెంకటయ్య, స్వీపర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరి గౌడ్, వెంకటయ్య గౌడ్, ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- పల్లె నిద్రకు భారీ స్పందన
- నియోజకవర్గ నాయకులు తూడి మేఘారెడ్డి



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 10 (మనం న్యూస్) : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని నియోజకవర్గ నాయకులు తూడి మేఘారెడ్డి అన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో బుధవారం నుండి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పల్లె నిద్ర కార్యక్రమానికి భారీ స్పందన లభిస్తుందని ఆయన తెలిపారు. ఖిల్లాఘణపురం మండలం రోడ్డు మీదతండాలో వనపర్తి నియోజకవర్గ నాయకులు తూడి మేఘారెడ్డి, మండల నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి తండావాసులు భారీ ఎత్తున తరలి వచ్చారు. గ్రామానికి చేరుకున్న మేఘా రెడ్డికి గిరిజన మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అలాగే గ్రామంలో ఊరేగింపు నిర్వహించి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ.. టిఆర్ఎస్ పార్టీ 9ఏళ్ల కాలంలో గిరిజన కుటుంబాలకు చేసింది ఏమీ లేదని, ఇందిరమ్మ రాజ్యంలోనే గిరిజనులకు న్యాయం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో ఇప్పటి వరకు ఏ ఒక్కరికి ఇళ్లు మంజూరు కాలేదని, ఏ ఇంటిలో ఉద్యోగం రాలేదని, రుణమాఫీ కాలేదని, విత్తనాలు, ఎరువులపై స్ప్రింకర్లపై సబ్సిడీ ఎత్తివేయడంతో పిండి సంచిని కూడా కొనలేకపోతున్నామని వాపోయారు. అనంతరం తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ హయాంలో మంత్రులు, ఎమ్మెల్యే, నాయకులు, గల్లి లీడర్లు బాగుపడ్డారని, పేదప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. అవినీతి, అక్రమాలు, భూ కబ్జాలకు పాల్పడుతూ కోట్లు సంపాదించుకున్నారని, నిరుపేదలకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేదన్నారు. ఎన్నికల హామీల్లో చెప్పిన రుణమాఫీని ఇప్పటి వరకు చేపట్టలేదని, తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలను చదివిస్తే వారికి ఉద్యోగాలు రాకపోవడంతో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ. 500లకే సిలింగ్ ఇస్తుందని, ప్రతి రైతుకు రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేస్తుందని, చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగం వస్తుందని ఆయన గిరిజనులకు భరోసా కల్పించారు. ఎన్నికల సమయం వస్తుండడంతో ఇప్పుడు ఇల్లు ఇస్తాం, రుణమాఫీ చేస్తాం, ఉద్యోగాలు ఇస్తామంటూ ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలు గమనించి వారికి బుద్ధి చెప్పాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఖిల్లాఘణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు తిప్పికొడదాం

- ఏఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో




చేర్యాల, ఆగస్టు 10. మనం న్యూస్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఏఐటియుసి రాష్ట్ర నాయకులు అందె అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకటమావో. పిలుపునిచ్చారు. అఖిల భారత కార్మిక సంఘాల జేఏసి పిలుపు మేరకు గురువారం చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజారు వద్ద రాజీవ్ రహదారిపై గంటపాటు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపి 9 ఏళ్ల కాలంలో ప్రజలకు , కార్మికులకు చేసింది శూన్యమన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మలిచి కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. కనీస వేతనం చట్టం ప్రకారం ప్రతి కార్మికునికి రూ. 26 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ వంటి నిత్యావసరాల ధరలు పెంచుతూ పేద మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గంపై, సామాన్య ప్రజానీకంపై తీసుకుంటున్న వ్యతిరేక విధానాలను అందరం కలిసి తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, సిఐటియు నాయకులు ఈరి భూమయ్య, శెట్టిపల్లి సత్తిరెడ్డి, పొన్నబోయిన మహేందర్, గూడెపు సుదర్శన్, రాళ్లబండి నాగరాజు, తాడూరి వెంకట్‌రెడ్డి, పోలోజు శ్రీహరి, కర్రె ఆంజనేయులు, గజ్జల సురేందర్, బోయిని మల్లేశం, మనేపల్లి కిష్టయ్య, మల్లం అంజయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులుగా విఆర్ఏలు

- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 10. (మనం న్యూస్) : రాష్ట్ర వ్యాప్తంగా విఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నియామక ఉత్తర్వులు అందజేసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని వైభవ్ గార్డెన్లో జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన నియామక ఉత్తర్వుల జారీ ప్రక్రియకు జిల్లా జెడ్పీ ఛైర్మన్ శాంత కుమారి, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డిలతో కలిసి మంత్రి నిరంజన్ రెడ్డి విఆర్ఏలకు నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎక్కడైనా జనాభా నిష్పత్తి ప్రకారం ఒకటి లేదా ఒకటిన్నర శాతం మాత్రమే ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారని, తెలంగాణలో 9.60 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నారని తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగులు అత్యధిక వేతనం పొందుతున్న రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ రెవెన్యూ సహాయ కార్యదర్శి జెపిఎస్ కార్యదర్శులు మొత్తం 2500 మందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి పేస్కేల్ ఆర్డర్ పత్రాలను ప్రభుత్వం అందజేయడంతోపాటు జిల్లాలో 314 మంది చిరు ద్యోగులకు నేడు నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో నిత్యం సేవలు అందించే చిరు ఉద్యోగులకు సిఎం కేసిఆర్ పే స్కేల్ అందించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారని జెడ్పీ ఛైర్మన్ శాంత కుమారి తెలిపారు. సిఎం కేసిఆర్‌కు ప్రతి ఒక్కరూ రుణపడి ఉండాలని, ప్రభుత్వం చేపట్టే మంచి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లాకు వనపర్తి జిల్లా నుండి వచ్చిన 8 మందిని కలుపుకొని 644 మంది ఉన్నారని, ఇందులో 502 మందికి నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలిపారు. డిగ్రీ కలిగిన 109 మంది విఆర్ఏలకు జూనియర్ అసిస్టెంట్ హోదాలో నియామకం చేయగా 55 మందికి రికార్డు అసిస్టెంట్, మిగిలిన వారికి నాల్గో తరగతి ఉద్యోగులుగా నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలిపారు. అత్యంధికంగా 120 మందికి నీటి పారుదల శాఖకు కేటాయించగా, 85 మందిని మున్సిపల్ శాఖ, 32 మందిని రెవెన్యూ శాఖకు ఇతరత్రా శాఖలకు కేటాయింపులు చేశామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కె సీతారామా రావు, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, ఎమ్మార్వోలు, డిటిలు, విఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ నాయకులపై దాడి చేసిన డిసిపిని సస్పెండ్ చేయాలి



సిద్దిపేట అర్బన్, ఆగస్టు 09. మనం న్యూస్: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ విద్యాసంస్థల్లో మీడియాను, విద్యార్థి సంఘాలను అనుమతించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సచివాలయ ముట్టడి కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులపై దాడి చేసిన హైదరాబాద్ సెంట్రల్ జోన్ డిసిపి వెంకటేశ్వర్లును వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు జేరిపోతుల జనార్ధన్, కనుకుంట్ల శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకులపై పోలీసుల తీరును నిరసిస్తూ గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాలన ప్రజాస్వామ్యయుతంగా లేదని, పోలీసులతో ఉద్యమాలను అణిచివేయాలని చూస్తున్నారన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆద్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఇటీవల కాలంలో విద్యార్థి సంఘాలు మీడియా విద్యాలయాల్లోకి రావద్దంటూ ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సెక్రటేరియట్ ముట్టడికి యత్నించిన ఏఐఎస్ఎఫ్ నాయకులపై దాడి చేయడం సిగ్గుచేటన్నారు. వెంటనే ప్రభుత్వం డిసిపిని అరెస్ట్ చేయాలని, డిసిపి తీరుపై మానవ హక్కుల కమీషన్‌ను తాము సంప్రదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగెం మధు, రామగళ్ల నరేష్, ఎండి. సోహైల్, శ్రీనివాస్, ఏఐవైఎఫ్ నాయకులు జనగామ రాజ్‌కుమార్, మిట్టపల్లి సుధాకర్, బిచ్చల శ్రీను, కవిత తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కమతాల గణన పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి



నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 10 (మనం న్యూస్) : 2021-22 ఏడాదికి సంబంధించి 11వ వ్యవసాయ కమతాల గణన పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి డి భూపాల్ రెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లును ఆదేశించారు. కలెక్టరేట్లో వ్యవసాయ కమతాలపై సంబంధిత అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సదర్భంగా సిపిఓ మాట్లాడుతూ.. ప్రతి రెవెన్యూ గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని మూడు దశల్లో సర్వే జరపాలని జిల్లాలోని వ్యవసాయ స్థితిగతులు తెలుసుకోవడంతోపాటు అభివృద్ధి ప్రణాళిక, సామాజిక, ఆర్థిక విధానాల రూప కల్పనకు ఈ గణన తోడ్పడుతుందని అన్నారు. వ్యవసాయ కమతాల వారీగా విస్తీర్ణం సాగుదారులు వివరాలు ఏయే పంటలు పండిస్తున్నారు, నీటి వినియోగం సాగునీటి వనరులు తదితర వివరాలను సేకరించాలని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల మేరు ఈ నెల 15లోపు ఖచ్చితమైన వివరాలతో సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. సేకరించిన వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన సమాచారాన్ని అధికర సైట్లోకి అప్లోడ్ చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 358 రెవెన్యూ గ్రామాల్లో 143 గణకులు 40 మంది సూపర్ వైజర్లు 20 మండల వ్యవసాయ అధికారులు సర్వేలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం వ్యవసాయ గణన ఉద్దేశాలను, సర్వే పదాల నిర్వచనాలను అర్థాగణాంక శాఖ నుండి వచ్చిన అధికారులు అసిస్టెంట్ డైరెక్టర్ మల్లీశ్వరి, ఉప గణాంక అధికారులు జ్యోతి, సరస్వతి మాస్టర్ ట్రైనర్లు పిపిటి ద్వారా వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా గణాక అధికారి తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు చేస్తాం







- అభివృద్ధి పనులను పూర్తి చేయండి
- పనులు పూర్తి చేయడంలో అధికారులు శ్రద్ధ చూపాలి
- సమీక్ష సమావేశంలో అధికారులను ఆదేశించిన రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్

ఆదోని,ఆగస్టు 10,మనం న్యూస్ : నిధులు మంజూరు చేస్తాం, క్షేత్ర స్థాయిలో జరుగుతున్న అభివద్ధి పనులను పూర్తి చేయాలని, పనులు పూర్తి చేయడంలో అధికారులు శ్రద్ధ చూపాలని రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ అధికారులను ఆదేశించారు.. గురువారం ఆదోని మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో జిల్లా కలెక్టర్ డా.జి.సజన అధ్యక్ష తన ఆదోని, ఆలూరు నియోజకవర్గాలకు సంబంధించిన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై జిల్లా,నియోజకవర్గ స్థాయి అధికా రులతో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సమీక్షా సమా వేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్మిక శాఖామంత్రి గుమ్మ నూరు జయరాం, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, ఆదోని మున్సిపల్ ఛైర్మన్ శాంత, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లా డుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నియోజక వర్గాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించుకుంటున్నామన్నారు. ముఖ్యంగా దీర్ఘ కాలిక సమస్యలను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి చర్చించి పరిష్కరించుకోవాలన్నది ఈ సమావేశాల ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపా రు. మౌలిక వసతులకు సంబంధించి రోడ్లు, తాగు నీరు తదితర సమ స్యలకు సంబంధించి 90 శాతం పూర్తి అయి, 10 శాతం పనులు నిలిచి పోయిన వాటిని వాటిని వెంటనే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒక పని మొదలు పెట్టినప్పటి నుంచి ఆ పని పూర్తయి, నిర్వహణలో బాగుంది అనేంత వరకు అధికారులు పూర్తి బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులపై ప్రజలకు చాలా అంచనాలు ఉంటాయని, ప్రజల అంచ నాలకు తగినట్లు పని చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతి నిధులపై ఉం టుందని, ఇందుకు ప్రభుత్వ ఉద్యోగుల సహకారం ఎంతైనా అవసర మని మంత్రి అభిప్రాయపడ్డారు. కోవిడ్ వల్ల వచ్చిన ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూనే అభివద్ధి, సంక్షేమంపై దష్టి పెట్టామని మంత్రి పేర్కొన్నారు. ఇచ్చిన మాట తప్పకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తున్నారన్నారు. ఇప్పటికే అభివద్ధి పనులకు సంబంధించి ఎన్ఆర్ ఈజీఎస్, ప్రయారిటీ బిల్డింగ్స్, ఎక్స్టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టుకు సంబం ధించిన బిల్లులను చాలా వరకు చెల్లించామని, మిగిలిన బిల్లులను కూడా త్వరలో చెల్లిస్తామని, కాంట్రాక్టర్లతో పనులు చేయించాలని అధికారు లకు సూచించారు. ఈ అంశంలో తమ వంతుగా పూర్తి సహకారం అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. వేదవతి ప్రాజెక్టు భూసేకరణ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న బిల్లుల వివరాలు ఇవ్వాలని, చెల్లింపుకు తగిన చర్యలు తీసు కుంటామని తెలిపారు. తహసీల్దారు, ఆర్డీవో ఆఫీస్ భవనాలను స్టాండర్డ్ డిజైన్ ప్రకారం రూపొందించి డీటెయిల్ ఎస్టిమే షన్లను పంపా లని సూచించారు. ఆలూరు నియోజక వర్గంలో జింకల పార్కు ఏర్పాటుకు సంబంధించి మధ్యప్రదేశ్లో ఏర్పాటు చేసిన వైల్డ్ లైఫ్ పార్కును అధ్యయనం చేసి ఆ తరహాలో ఇక్కడ కూడా ఏర్పాటు చేయాలని డిఎఫ్ఓ శివశంకర్ రెడ్డికి సూచించారు. గ్రామాల్లో కమ్యూనిటీ లెట్రిన్స్ ఏర్పాటుకు సంబంధించి నీటి సరఫరాకు డబల్ సోర్స్, సెప్టిక్ ట్యాంక్ లెవెల్స్, డ్రైన్ ఉండేలా ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర కార్మిక శాఖామంత్రి గుమ్మనూరు జయరాం ఆలూరు నియోజక వర్గానికి సంబంధించి 19 అంశాలపై అధికారులతో చర్చించారు. పంచాయతీరాజ్ శాఖ, ఆర్ అండ్ బి, వ్యవసాయం, హౌసింగ్, ఇరిగేషన్ తదితర శాఖలకు సంబంధించిన సమస్యలపై చర్చించారు. పంచాయతి రాజ్ శాఖ ద్వారా కింద మంజూరైన రోడ్లు, నిధుల క్రింద మంజూరైన పనులు ఎన్ని పూర్తి చేశారు,మిగిలిన పను లు ఎన్ని ఉన్నాయి, ఎప్పటికి పూర్తి చేస్తారని అధికారులను ప్రశ్నించారు. ఆలూరు మార్కెట్ అభివృద్ధి, దేవనకొండ మండలం కొత్తపేట నుండి తెర్నేకల్ రోడ్డు పై వంతెన నిర్మాణం, ఆస్పరి మండలం బనవనూరు నుండి పొట్లపాడు వంతెన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా ధనాపురం నుండి పెగుంద రోడ్డు పనిని పూర్తి చేయాలని, ఆదోని - సిరుగుప్ప రోడ్డు నుండి గజ్జెహళ్లి, ఆలూరు టౌన్‌లో బళ్ళారి - కర్నూల్ రోడ్డు, పెగుంద బస్టాండ్ నుండి వాల్మీకి సర్కిల్ వరకు, ఆలూరు గెస్ట్ హౌస్,ఆలూర్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మా ణాలకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలూరు లోని 30 పడకల ఆసుపత్రి ని 50 పడకల ఆసుపత్రిగా అభివద్ధి చేయాలని, జన రల్ సర్జన్ పోస్ట్ లను భర్తీ చేయాలని, పెగుంద మండలంలో మార్ల మడక ను ఇసుక రీచ్‌గా గుర్తించాలని, హాలహర్వి నందు లైబ్రరీ భవనం, జూనియర్ కాలేజ్ కొరకు ప్రతిపాదనలు పంపాలని, బాపురంలో క్రొత్త అంగన్ వాడి సెంటర్, దేవనకొండ మండలం నందు మోడల్



స్కూల్, హాస్టల్ మరల తిరిగి ప్రారంభించి కొత్త భవనానికి ప్రతిపాద నలు పంపాలని కోరారు. ఆలూరు, దేవనకొండలో కొత్త తహసిల్దార్ ఆఫీస్ భవనాలు, (సబ్ ట్రెజరీ) భవనం, హై స్కూల్‌లో ఆట స్థలం, బీసి బాలి కల వసతి గహం, దేవనకొండ సంత మార్కెట్‌కు ప్రహరీ గోడ నిర్మా ణం, దేవనకొండ మండలం వరిముక్కల గ్రామంలో స్మశానం కొరకు స్థలము మంజూరు, ఆలూరు లో జింకల పార్క్ ఏర్పాటు, కొరకు చర్యలు, పిల్ల కాలువల కొరకు ప్రతిపాదించిన అంచ నాలు 168 కోట్లు మంజూరు చేసి, మిగిలిన ఆయకట్టు 31 వేల 802 ఎకరాలకు నీరు ఇప్పి చుట, జొ హరావురం గ్రామములో ట్యాంక్ నిర్మాణం, ఆలూరు దిన్నె వాగు నుండి ఆస్పరి మండల రైతులకు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా నీటిని అందించాలని, వేదవతి ప్రాజెక్టు పనుల గురించి మంత్రి ఆర్థిక శాఖ మంత్రి దష్టికి తెచ్చారు.

ఆదోని నియోజకవర్గం పై సమీక్ష : ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఆదోని నియోజకవర్గం లో పెండింగ్లో ఉన్న అభివద్ధి పనుల గురించి ప్రస్తావించారు. ధనాపురం రోడ్డు గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్లో ఉందని, కింద చేపడుతున్న రోడ్ల మరమ్మత్తులను త్వరితగతిన పూర్తి చేయాలని, బైపాస్ రోడ్డు - సిరుగుప్ప - సంతేకుడ్లూర్, సిరిగుప్ప- పెద్ద హరివాణం రోడ్లను నిర్మాణం చేయాలని కోరారు. జలజీవన్ మిషన్ కింద పనులు పెండింగ్ ఉన్నాయని, గ్రామాల వారీగా టెండర్లు పిలిచి మండలంలోని అన్ని గ్రామాలకు తాగునీరు ఇప్పించాలని కోరారు. చిన్న హరివాణం,సంతేకుడ్లూర్, పెద్ద తుంబలం ఫిల్టర్ బెడ్లను మార్పుకు నిధు లు మంజూరు చేయాలని కోరారు. ఆదోని మండలంలోని 20 గ్రామాల్లో కమ్యూనిటీ లెట్రిన్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆదోని మండలం కొత్తూరులో అంగన్వాడీ భవనాన్ని నిర్మించాలని, సద్భావన మండపం, ఉర్దూ జూనియర్ కాలేజీకి నిర్మాణాలకు టెండర్లు పిలవాలని, ఐటిఐ కళాశాలకు స్టాఫ్ మంజూరు చేయాలని సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ బండ్ బలోపేతం చేసేందుకు నిధులు కేటాయించాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ మంజూరు చేయాలని, కళాశాల భవనాలను నిర్మిం చాలని, గోన బావి లిఫ్ ఇరిగేషన్ చేపట్టాలని, నారాయణపురం, గడే కల్లు జగ నన్న కాలనీలకు భూసేకరణ చేయాలని, ఆటోనగర్ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని, ఆదోని హాస్పిటల్ లో డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని వెంటిలేటర్లను నిర్వహించేందుకు తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆదోని ఎమ్మెల్యే ఆర్థిక శాఖ మంత్రి దష్టికి తెచ్చారు. తాగునీటికి సంబంధించి మోటార్ స్టార్టర్స్, చిన్న చిన్న పైప్ లైన్లు, ఫిల్టర్ బెడ్స్ మార్పు వంటి అంశాలకు తక్కువ నిధులు అవసరమవుతాయని వీటిని జిల్లా పరిషత్,మండల పరిషత్ నిధుల నుంచి మంజూరు చేసుకోవాలని అధికారులకు సూచించారు.. జిల్లా కలెక్టర్ డా.జి.సజన మాట్లాడుతూ సమావేశంలో ప్రజాప్రతినిధులను లేవనెత్తిన అంశాలకు సంబంధించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలను పంపుతామన్నారు.. ప్రతివారం ఈ అంశాలపై సమీక్షించి, ప్రతిపాదించిన పనులు పూర్త య్యేలా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో సిపివో అప్పల కొండ, జిల్లా,నియోజక వర్గ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సుద్ద వాగుకు రక్షణ గోడ నిర్మించాలి

- లక్ష్మీనగర్,శ్రీరామనగర్ ప్రజలను రక్షించాలి
- సీపీఎం డిమాండ్

కర్నూలు, ఆగస్టు 10, మనం న్యూస్: కర్నూలు నగరంలోని 23,24వ వార్డుల పరిధిలోని శ్రీరామనగర్, లక్ష్మీ నగర్ వార్డుల వెంట ఉన్న సుద్ద వాగు కు రక్షణ గోడ నిర్మించి, లక్ష్మీ నగర్ శ్రీరామ్ నగర్ కాలనీలా ప్రజలను వర్షపు నీటి ప్రమాదానికి గురి కాకుండా కాపా డాలని సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.నరసింహులు గారు డిమాండ్ చేశారు. గత 30 సంవత్సరాల కిందట శుద్ధ వాగు కు కేసు కెనాల్ నుండి శ్రీరామ్ నగర్ సచివాలయం వరకు సగభాగము వరకు రక్షణ గోడనునిర్మించారు. శ్రీరామ్ నగర్ సచివాలయంనుండి సిక్యాంపు బ్రిడ్జ్ వరకుసుద్దవాగు కు రక్షణ గోడను నిర్మించలేదు. రక్షణ గోడ పూర్తిగా నిర్మించ నందు వలన వర్షం వచ్చిన ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వర్షపు నీరంతా కూడా సుద్దవాగు పొంగిపొర్లి శ్రీరాం నగర్, లక్ష్మీ నగర్ ప్రాంతమంతా జలమాయమై ఇళ్ళలోనికి, రోడ్లపై మురుగునీటితో నిండిపోయి దుర్గంధ వాసనతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఇళ్ళలోని తిండిగింజలు,వస్తువులన్నీ పాడైపోతు న్నాయి. సుద్ద వాగుకు రక్షణ గోడని నిర్మించి ప్రజలను ప్రమాదం నుండి కాపాడాలని సిపిఎం పార్టీ అనేకమార్లు ప్రజా ప్రతి నిధులకు, సచివాలయ అధికారులకు మున్సిపల్ అధికారులకు అర్జీలు ఇవ్వడం జరిగింది. కానీ ఏమాత్రం ఫలితం కలగలేదు. 2009లో వచ్చిన వరదల సందర్భంగా అప్పటి ఎమ్మెల్యే ఎం.ఏ.గఫూర్ రాష్ట్ర ప్రభుత్వా న్ని ఒప్పించి సుద్దవాగు రక్షణ గోడకు,హంద్రీ,ఒక్కెరా వాగుల కరక ట్టల నిర్మాణం కొరకు రాష్ట్రప్రభుత్వం చేత నిధులు మంజూరు చేయిం చడం జరిగింది. ఎమ్.ఏ. గఫూర్ తర్వాత వచ్చిన టువంటి ఎమ్మెల్యే లు భూమి పూజలు చేశారు. కానీ ఇంతవరకు ఒక ఇటుక, రాయిని కూడా పేర్చలేదు. కరకట్టల నిర్మాణం కోసం మంజూ రైన నిధులన్నీ ఎవరి జోబులోకి వెళ్లాయని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 2022 సంవత్సరంలో వర్షం వచ్చి కాలనీలు జలమ యమైనప్పుడు మున్సిపల్ కమిషనర్ ,మేయర్ , ఎమ్మెల్యే , స్థానిక కార్పొరేటర్లు వచ్చి పరిశీలించారు. ఆ సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు మా సమస్యను పరిష్కరించాలని అర్జీలు వారికి ఇవ్వడం జరిగింది. సమస్యను వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. కానీ ఇప్పటికీ సంవ త్సరం కావస్తుంది అయినా సమస్యను పరిష్క రించ లేదు. దున్న పోతు మీద వాన పడినచందంగా అధికారులు, ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారు. 10 -8 -2023 తేదీన భారీగా వర్షం వచ్చి సుద్ద వాగు పొంగిపొర్లి శ్రీరామ్ నగర్ లక్ష్మీనగర్, కాలనీలు మురుగు కూపాలుగా,రోడ్లన్నీజలమయమైనాయి. అధికారులారా! ప్రజా ప్రతినిధులారా! ఇప్పటికైనా కళ్లు తెరవండి, ప్రజలను కష్టాల నుండి కాపాడండి, అనారోగ్యాల బారిన పడకుండా సుద్ద వాగు రక్షణ గోడ నిర్మించి, శ్రీరామనగర్, లక్ష్మీ నగర్ కాలనీ ప్రజలు ప్రమాదాల గురి కాకుండా కాపాడాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది.

## ఎన్నికల్లో బిజెపి,జనసేన కలిసి పోటీ చేస్తాయి

- కేంద్ర నిధులు ఇవ్వకుంటే రాష్ట్రం ఒక్కరోజు కూడా పాలన చేయలేదు
- మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ వెల్లడి




కర్నూలు, ఆగస్టు 10, మనం బ్యూరో : వచ్చే ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ జనసేన కలసి పోటీ చేస్తాయని బిజెపి నేత మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఒక్కరోజు కూడా పాలన సాగించలేదని విమర్శించారు రాష్ట్ర మంత్రులకు ప్రతిపక్షాలను విమర్శించడం తప్ప అభివద్ధిపై ఇలాంటి అవగాహన లేదని ఆయన ఆరోపించారు. గ్రామ పంచాయతీ నిధులు సర్పంచుల హక్కుల పరిరక్షణ బిజెపి, జనసేన ఆధ్వర్యంలో గురువారం కర్నూలులో మహా ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రవేశపెట్టే ప్రతి బిల్లుకు వైఎస్ఆర్ పార్టీ మద్దతిస్తుంది అందుకే రాష్ట్రాభివద్ధి కొరకు కేంద్రం అవసరమైనన్ని నిధులు సమకూరుస్తా ఉంది అన్నారు. 8300 కోట్ల రూపాయలు గ్రామాల అభివద్ధికి కేంద్రం కేటా యించడం జరిగింది అంతేకాకుండా గ్రామీణ రోడ్లకు, పాఠశా లల అభివద్ధికి, మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులు ఇవ్వడం జరిగింది అని టీజీ వివరించారు ప్రజల సంక్షేమం కోసం, అభివద్ధి కోసం ఖర్చు పెట్టాల్సిన నిధులను రాష్ట్ర ప్రభు త్వం పక్కదారి పట్టించి దుర్వినియోగం చేస్తుంది అని ఆయన ఆరోపించారు ఈ పద్ధతి ఇలాగే కొనసాగితే కేంద్రం నిధులు ఇవ్వడం ఆపుతుంది అన్నారు గ్రామీణ అభివద్ధికి కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించి, సరైన లెక్క చూపిస్తే మరిన్ని నిధులు పంచాయతీలకు కేంద్రం ఇచ్చే అవకాశం ఉంది అన్నారు కేంద్రం రాష్ట్ర అభివద్ధికి కేటాయి స్తున్న వివిధ పథకాల నిధులన్నీ పక్కదారి పట్టిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దుర్వి నియోగం చేస్తుంది.

కేంద్ర నిధులు లేకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు కూడా పరిపాలన సాగించే పరిస్థితి లేదు అని ఆయన విమర్శించారు రాష్ట్రంలో కేంద్రం చేస్తున్నటువంటి జాతీయ రహదారుల అభి వద్ధి తప్ప, ఎటువంటి రోడ్లు నిర్మించిన దాఖలాలు లేవు రాష్ట్ర మంత్రులు ప్రత్యర్థి పార్టీ వాళ్లను తిట్టడానికి విమ ర్శించడానికి సమయం సరిపోతుంద మంత్రులు తమ శాఖలలో ఏమి జరుగుతుందో అన్న అవగాహన కూడా మంత్రులకు లేదు అని టీజీ విమర్శించారు అభివద్ధిలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యా లపై బిజెపి జనసేన పార్టీలు కలిసి పోరాటం చేస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసే పోటీ చేస్తాయి అని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కపిలేశ్వర య్య రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కరిగిపోతున్న ఖనిజ సంపద

- మొన్న వాన కొండ...నేడు డంపింగ్ యార్డ్ పక్కన యథేచ్ఛగా ఎర్రమట్టి తవ్వకాలు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం



ప్యాపిలి, ఆగస్టు 10, మనం న్యూస్: మండల కేంద్రం ప్యాపిలితో పాటు హుసేనాపురం, మెట్టుపల్లి, పి ఆర్ పల్లి,వెంగళంపల్లి, రాచర్ల, గుడి పాడు, తదితర గ్రామాల్లో ఖనిజ సంపదను మూడు పూలు ఆరు కాయలు మాదిరిగా అక్రమంగా తరలిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటు న్నారని ప్రజలు వాపోతున్నారు. అభివద్ధి పనుల పేరిట మంత్రి ఇలాఖలో కాంట్రా క్టర్లు అనుమతులు ఉన్నాయంటూ యదేచ్ఛగా ఎర్ర మట్టిని తరలిస్తు న్నారు. మొన్నటికి మొన్న వాన కొండ, నేడు డంపింగ్ యార్డ్ పక్కన హిటాచి సాయంతో టిప్పర్లు ట్రాక్టర్లతో యదేచ్ఛగా ఎర్రమట్టి తవ్వకాలు ఇష్టారాజ్యంగా కొనసాగుతున్నాయి.ఇంత జరుగుతున్న అధికార యంత్రాం గం చర్యలు తీసుకోకపోవడం పట్ల అధికార యంత్రాంగం మామూల్ల మత్తులో ఉందా అని సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ ఎర్రమట్టి తవ్వకాలపై మైన్స్ అండ్ జువాలజీ అధికారి రాజ గోపాల్‌ను వివరణ కోరగా తమ శాఖ నుండి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని, విచారించి వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా స్థానిక తహసిల్దార్ చంద్రశేఖర్ వర్మ, పంచాయతీ కార్యదర్శి శివకుమార్ గౌడ్ లను వివరణ కోరగా తమ శాఖలకు ఎటువంటి సంబంధం లేదని వివరణ ఇచ్చారు. ఇంత తతంగం జరుగుతున్నా ప్రతిపక్షం ప్రతిపక్షాల వ్యవహార శైలిపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా ఉన్నతా ధికారులు స్పందించి అక్రమానికి గురవుతున్న ప్రభుత్వ ప్రకతి సంపదను కాపాడాల్సిన అవసరం ఎంతైన వుంది. అధికార పార్టీ నాయకుల అండ దండలతోనే అక్రమ ఎర్రమట్టి తవ్వకాలు జరుగుతున్నాయనడం కొసమెరుపు.



# సాగునీటి ప్రాజెక్టులపై బైరెడ్డి ఉద్యమాలు

- రచ్చబండ కార్యక్రమంతో ఉద్యమ పోరు

కర్నూలు బ్యూరో, ఆగస్టు 10, మనం న్యూస్ : రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు సాధించేందుకు మాజీ ఎమ్మెల్యే ,రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి గత కొంతకాలంగా పోరాటం సాగిస్తున్నారు.గతంలో రాయలసీమ పరీక్ష సమితి అధ్యక్షులుగా రాయలసీమ వ్యాప్తంగా పర్యటించి సీమలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని, రాయలసీమ హక్కుల సాధన కోసం పోరాటం సాగించారు . ప్రస్తుతం అదే బాటను మళ్ళీ కొనసాగించడం ప్రధాన చర్చి నియాంశంగా మారింది.ఇటీవల కష్ణ నదిపై తీగల వంతెన కాకుండా బ్రిడ్జి వంతెన నిర్మించాలని కోరుతూ పెద్ద ఎత్తున ఆందోళన సాగించారు. అందులో భాగంగా చలో ఢిల్లీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి తీగల వంతెన కాకుండా బ్రిడ్జి వద్ద నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. దీని ద్వారా తెలంగాణ, రాయలసీమ ప్రాంతంలోని అనేక గ్రామాలకు తాగునీరు, సాగునీరు లభిస్తుందని ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వానికి నివేదించారు. అలాగే గత రెండు రోజులుగా రాయల సీమలో సాగునీటి ప్రాజెక్టులపై రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రాయలసీమలోని కర్నూలు జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి చేయడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.బుధవారం పత్తికొండ అసెంబ్లీ పరిధిలోని మదికెరిలో జరిగిన రచ్చబండ కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమ నుంచి ముఖ్యమంత్రులు ఎంపిక అవుతున్న రాయలసీమ ప్రాజెక్టుల గురించి పట్టించుకోవడంలేదని ఆరోపించారు .వేదవతి గుండ్రేవుల తదితర ప్రాజెక్టులు చేపట్టడం ద్వారా కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం నీటి వనరులతో సస్యశ్యామలమవు తుందని అయితే ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టడం లేదని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. అలాగే శుక్రవారం నంద్యాల జిల్లా జూపాడుబంగ్లా మండలంలోని పార్న పల్లి గ్రామంలో రచ్చబండ కార్యక్రమాన్ని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఆయన నంద్యాల జిల్లాలోని ప్రాజెక్టుల గురించి ప్రస్తావించనున్నారు .ప్రధానంగా అలగ నూరు, గోరుకల్లు తదితర ప్రాజెక్టులపై ప్రస్తావించనున్నారు. నంద్యాల జిల్లాలో ప్రాజెక్టుకు సంబంధించి చేపట్టిన పనులకు ఇంతవరకు బిల్లులు చెల్లించడం లేదని ఇటీవల నంద్యాలలో జరిగిన నీటిపారుదల సలహా మండల సమావేశంలో నందికొట్కూరు శాసనసభ్యులు ఆర్థర్ అధికారుల దష్టికి తీసుకువచ్చారు.

అలాగే అధికారులు సరైన చర్యలు తీసుకొని కారణంగా సుమారు 9 టీఎంసీల నీరు వధాగా పోతుందని పాణ్యం శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఐ ఏ బి సమావేశంలో పేర్కొన్నారు. అధికారులు చర్య తీసుకొని నీటి వధా కాకుండా అరికట్టాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.సాగునీటి విడుదలపై కూడా బయట రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఖరీఫ్ సీజన్ పూర్తి కావస్తున్న ఇంతవరకు ఆయకట్టుకు సాగునీరు విడుదల చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతుల ప్రయోజనం కాపాడేందుకు కర్నూలు జిల్లాలోని కేసీ కాలువ, తుంగభద్ర దిగు కాలువ ఎస్ ఆర్ బి సి ,తెలుగు గంగా, హంద్రీ నీవా కాలువలకు వెంటనే సాగునీటి విడుదల చేయాలని ఆయన డిమాం డ్ చేస్తున్నారు .ఇదిలా ఉండగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం సాగునీరు తాగునీరు సాధించే దిశగా ఉద్యమం సాగిస్తుండడంతో జిల్లా రైతాంగం చైతన్యవంతంతో ముందుకు సాగుతోంది .మరి ఈ ఉద్యమం ఎటు దారితీస్తుందో, బైరెడ్డి రాజశేఖర్ కి ఎలాంటి ప్రయోజనం చేకూరుస్తుందో వేచి చూడాల్సి ఉంది.

## ఓటర్ల ఇంటింటి సర్వే వంద శాతం పూర్తి కావాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులను ఆదేశించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి



నంద్యాల ప్రతినిధి, ఆగష్టు 10,మనం న్యూస్ : రాష్ట్రంలో ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024లో భాగంగా ఇంటింటి సర్వే వంద శాతం పూర్తి కావాలని అధికారులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. గురువారం అమరావతి విజయవాడ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా పురోగతిపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఎక్స్ అఫిషియో కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, డిఆర్ఓ పుల్లయ్య, ఈఆర్ఓలు, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్ని కల ప్రధాన అధికారి (సీఈవో) ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా కోసం చేపట్టిన ఇంటింటి సర్వే పురోగతిపై జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఫారం 6 కొత్త ఓటర్లకు, 18 సంవత్సరాల నిండిన వారికి ఇవ్వాలని, ఫారం 8 చిరునామా మార్పులు కొరకు ఇవ్వాల న్నారు. ఓటర్లు తొలగింపు సంబంధించి ప్రొసీజర్ ప్రకారం జాగ్రత్తగా చేయాలన్నారు. అలాగే పలు అంశాలపై అందుకు సంబం ధించిన కార్యాచరణపై జిల్లాలలోని అన్ని నియోజకవర్గాల ఈఆర్ ఓలు, ఏఈఆర్ ఓలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు షెడ్యూల్ ప్రకారం ప్రణాళికాబద్ధంగా పారదర్శక ఓటర్ల జాబితా ప్రక్రియ పూర్తి చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024ను ఎలాంటి పెండింగ్ లేకుండా ఇంటింటి సర్వేని వేగవంతం చేసి ఈనెల 21వ తేదీలోగా పూర్తి చేస్తామన్నారు. అలాగే జిల్లాలో ఫారమ్ 6, ఫారమ్-7, ఫారమ్-8 పెండిన్సిలపై, గ్రీవెన్స్ ల పరిష్కారాల గురించి వివరించారు. కొత్తగా ఓటు నమోదుకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 18-19 వయస్సులో ఉన్న వారు, ట్రాన్స్ జెండర్లు, నిరాశ్రయుల జాబితా తయారీలోను ప్రత్యేక దష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## 20న కర్నూలు జిల్లా స్థాయి యోగ జట్ల ఎంపిక

కర్నూలు స్పోర్ట్స్, ఆగస్టు 10, మనం న్యూస్ : ఈ నెల 20వ తేదీన కర్నూలు ఔట్ డోర్ స్టేడియం నందు జిల్లా స్థాయి యోగ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు యోగా అసోసియేషన్ ఆఫ్ కర్నూలు డిస్ట్రిక్ట్ సెక్రెటరీ అవినాష్ శెట్టి గురువారం తెలిపారు. ఎంపిక పోటీలను 8-10,10-12, 12-14,14-16, 16-18, 18-21, 21-25, 25-30, 30-35, 35-45, 45పై బడిన వయసువారికి బాల బాలికల స్త్రీ, పురుషుల విభాగంలో నిర్వహిస్తున్నట్లు అవినాష్ శెట్టి తెలిపారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులను సెప్టెంబర్ రెండోవారం కర్నూలులో జరగబోయే 48వ రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలకు కర్నూలు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు అన్నారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు 30 రూపాయల ప్రవేశ తుమ్ముతో నేరుగా హాజరు కావచ్చు అన్నారు.మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్లను 9247400100 ఫోన్ నెంబర్ కు సంప్రదించవచ్చు అన్నారు.

## స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో ఆట- పాట-మాట కార్యక్రమాన్ని జయప్రదం చేయండి




కర్నూలు, ఆగస్టు 10, మనం న్యూస్ : ఆగస్టు 14 అర్ధరాత్రి వరకు స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో ఆటపాట మాట కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు ప్రజాసంఘాల నాయకులు తెలియజేశారు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.వెంకటేశ్వర్లు అధ్యక్ష తన కార్మిక కర్షక భవన్ నందు సిఐటియు రైతు సంఘం వ్యవ సాయ కార్మిక సంఘం నాయకుల సమావేశం జరిగింది ఈ సమా వేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు మాట్లా డుతూ స్వాతంత్ర ఉద్యమం సందర్భంగా అనేకమంది త్యాగ దనలు తమ ప్రాణాలను పనంగ పెట్టి స్వాతంత్రాన్ని సాధించారని వారి స్ఫూర్తితో సాధించుకున్న స్వాతంత్రంకు ముప్పు ఏర్పడిందని అన్నారునేడు భారతదేశంలో మతోన్మాదాల నుండి ఉన్న పెను ముప్పును ప్రజలకు వివరించడానికి ఆగస్టు 14 సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు ఆటపాట మాట అనే కార్యక్రమాన్ని ఇన్ని మండల కేంద్రాల్లోనూ ముఖ్యమైన గ్రామాలలోనూ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని తమకు నచ్చిన పాటను లేదా తమకు వచ్చిన ఆటను ప్రదర్శించవచ్చని తెలిపారు ఈ కార్యక్ర మాన్ని జయప్రదం చేయడానికి ప్రజాసంఘాల కార్యకర్తలు అందరూ కూడా కషి చేయాలని కోరారు ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకష్ణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి కే నారాయణ పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు పిల్లల చదువుపై దృష్టి సారించాలి

- ఇంఛార్జి ప్రధాన ఉపాధ్యాయులు భీమ లింగప్ప





చిప్పగిరి, ఆగస్టు 10, మనం న్యూస్ : తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై దష్టి సారించాలని చిప్పగిరి మండలం నేమకల్లు గ్రామ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు భీమలింగప్ప అన్నారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు గురువారం పాఠశాల ఆవరణలో విద్యార్థుల విద్యా ప్రగతిపై తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల కషి కూడా చాలా అవసరమని తెలిపారు. విద్యార్థులు ఇంటిదగ్గర చేసే ప్రతి పనిని గమనిస్తూ వారిని సన్మార్గంలో నడిచేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందన్నారు. విద్యార్థులను స్మార్ట్ ఫోన్స్, టీవీలు, దురలవాట్లకు దూరంగా ఉంచేలా కట్టడి చేయాలని కోరారు. పాఠశాలలో ఉపాధ్యాయులు ఇచ్చిన వర్కును ఇంటి దగ్గరే పూర్తి చేసేలా వారిని ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్.ఎం.సి చైర్మన్ తో పాటు ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

## పొలం బడి క్షేత్రాన్ని సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ



రామకుప్పం, ఆగస్టు 10, మనం న్యూస్: రామకుప్పం మండలం గోరివిమాకులపల్లి గ్రామపంచాయితీ పెద్దగేరిగపల్లి గ్రామంలో గురువారం జిల్లా వ్యవసాయాదికారి మురళికృష్ణ వేరుశనగ పొలంబడి క్షేత్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలను సలహాలను తెలియజేశారు అందులో భాగంగా 1.తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయము మరియు నాణ్యమైన దిగుబడి సాధించుట 2. సహజ సిద్ధ వనరులతో సాగు చేయటం 3. భూసార పరీక్షలను అనుసరించి ఎరువుల వాడకం 4. విత్తన శుద్ధితో చీడపీడలను నివారించటం 5. వానపాముల ఎరువు మరియు సేంద్రియ ఎరువులు వాడటం రసాయనకి ఎరువుల వినియోగం తగ్గించటం 6. అంతర పంటల ద్వారా మిత్ర పురుగులను వృద్ధి చేయటం 7. ఎరా పంటలను లింగా కర్షక యరలను వాడి పురుగుల ఉనికిని గమనించుట 8. వేప గింజల కషాయంతో శత్రు పురుగులను నివారించుట 9. రసాయనక పురుగు మందుల వాడకం తగ్గించుట 10. పర్యావరణాన్ని పరిరక్షించుట తెలిపిన అన్ని విషయాలను అనుసరించి రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు అర్జించాలని తెలియజేశారు అదేవిధంగా పొలంబడి శిక్షణ కార్యక్రమాలు రైతు పొలం నందే పొలంబడి రైతులు కు 14 వారాలు తూచా తప్పకుండా శిక్షణ ఇచ్చి రైతుని నిపుణుని చేయడంమే పొలంబడి యొక్క ప్రాముఖ్యత అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమృత మరియు మండలంలోని అందరు రైతు భరోసా కేంద్రం సిబ్బంది మరియు ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది మరియు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

# వాన రాక.. వాడిపోతున్న మొక్కజొన్న

- వర్షం కోసం ఎదురుచూపులు
- వాన కాలంలోనూ.. ఎండలే





జూపాడుబంగ్లా, ఆగస్టు 10 (మనం న్యూస్): జూపాడుబంగ్లా మండలంలో రైతన్నలు మెట్ట భూముల పైన వర్షాల మీద ఆధారపడి సాగు చేసి పండించిన పంట మీద జీవనాధారం సాగిస్తున్నారు. ఈ సంవత్సరం వర్షాకాలం ప్రారంభంలోనే ఖరీఫ్ సాగుపై గంపెడాశలు పెట్టుకున్న రైతన్నలకు కన్నీళ్లు మిగులుతున్నాయి. జూన్ మొదటి వారంలో వర్షాకాలము సీజన్ ప్రారంభం కావలసి ఉంది. కానీ రెండు నెలలైనా అక్కడక్కడ వానలు పడ్డా... నైరుతి రుతుపవనాలు రాక ఆలస్యం కావడంతో పూర్తిస్థాయిలో మాత్రం వరుణుడి కరణ లేదు. వాన జల్లులు కురిసి మొహం చాటేశావి. రైతులు ఎంతో ఆనందపడి వేల రూపాయలు అప్పు చేసి మొక్కజొన్న, కంది తదితర పంటలు సాగు చేశారు. ముందు మురిపించిన వర్షం మొహం చాటేయడంతో వాన కాలంలోనూ ఎండా కాలాన్ని తలపిస్తున్న ఎండలకు పంటలన్ని ఎండిపోతున్నాయ నీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు కురిస్తే కానీ పంటలు పండే పరిస్థితులు లేవని రైతులు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. పంటలు వర్షాలు లేక ఎండు మొహం పడుతున్నాయి. వర్షాలు కురిస్తేనే పంటలు.... లేకుంటే మాకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు.

## గెలాక్సీ ఫ్రెష్ చికెన్‌ను ప్రారంభించిన శాప్ చైర్మన్ బైరెడ్డి



నందికొట్కూరు టౌన్, ఆగస్టు 10, (మనం న్యూస్): నందికొట్కూరు పట్టణంలోని అమ్మ టెల్ ఎదురుగా నూతన గెలాక్సీ చికెన్ సెంటర్‌ను గురువారం శాప్ చైర్మన్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా నూతనంగా ప్రారంభించిన గెలాక్సీ చికెన్ సెంటర్ ద్వారా ప్రజలకు నాణ్యమైన చికెన్ అందించి ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. 'గెలాక్సీ పౌల్ట్రీ ఫార్మ్' సంస్థలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వ్యవస్థాపకులు శివప్రసాద్ రెడ్డిని శాప్ చైర్మన్ ఆదేశించారు. అనంతరం గెలాక్సీ పౌల్ట్రీ ఫార్మ్స్ వ్యవస్థాపకులు బి.శివ ప్రసాద్ రెడ్డి, నిర్వాహకులు కళ్యాణ్ రెడ్డి, చరణ్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజలకు అన్యమైన చికెన్ను సరసమైన ధరలకు అందించడమే తమ లక్ష్యమని అన్నారు. పెళ్లిళ్లకు శుభకార్యాలకు ఇతర ఫంక్షన్లకు చికెను సరస మైన ధరలకు అందిస్తామని గెలాక్సీ పౌల్ట్రీ ఫార్మ్స్ వ్యవస్థాపకులు శివ ప్రసాద్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ టెల్స్ అధినేత గాంతి సంజీవరెడ్డి, రఘునాథరెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, గురునాథ రెడ్డి, హనుదీప్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు అబ్దుల్ రవూఫ్, నాయబ్, చిన్న రాజు, లాలు ప్రసాద్, అల్లూరి కిరాణం మర్చంట్ అధ్యక్షుడు మన్సూర్, ప్రభుత్వ ఖాజీ మౌలాన సయ్యద్ జలాల్, మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ కేశవరెడ్డి నాగార్జున రెడ్డి, జూపాడుబంగ్లా వైస్ ఎంపీపీ తోకల కష్ణారెడ్డి, వార్డు ఇంచార్జులు ఉస్మాన్ బేగ్, మందడి రవీంద్రారెడ్డి, బొల్లెద్దుల రామకష్ణ, సన అబ్దుల్లా, పి.రమేష్, శాలి బాష, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలి



కర్నూలు, ఆగస్టు 10, మనం న్యూస్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంక్షేమ శాఖ సూప గురువారం వినతిపత్రం అందింది. ఈ సందర్భంగా ఏస్ఎఫ్ఐ కర్నూల్ సిటీ అధ్యక్ష కార్యదర్శులు అమర్, సాయి ఉదయ్ మాట్లాడుతూ చదువుకోవాలంటే విద్యార్థులు సరైన సౌకర్యాలు ఉండాలి కానీ కర్నూల్ నగరంలో ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్స్‌లో సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతు న్నారు. బీసీ హాస్టల్లో గదులు సరిగ్గా లేవు రేకులు ఉండడంవల్ల వర్షపు నీరు గదుల్లోకి వస్తుంది . నీళ్ల రూముల్లోకి రావడం వల్ల చదువుకోవడానికి చాలా ఇబ్బందిగా ఉంది. అలాగే పరిసరాలు శుభ్రంగా లేకపోవడంతో విద్యార్థులు అనారోగ్యాలకు గురవుతున్నారు. ఆరోగ్యం బాగోలేక విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు. సంక్షేమ హాస్టల్స్ లో ప్రాథమిక వైద్యులను నియమించాలని కోరుతున్నాము. ఎస్సీ హాస్టల్లో రెండు ఒకే బిల్డింగ్ లో ఉంచడం ద్వారా విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడం వల్ల భోజనం అందరికీ అందడం లేదు. అలాగే తాగునీరు కూడా బాగా ఉండడం లేదు. ఇప్పటికైనా బీసీ ఎస్సీ సంక్షేమ అధికారులు ఈ హాస్టలపై దష్టి సాధించి సమస్యలు పరిష్కరించాలి. సమస్యలను పరిష్కరించి విద్యార్థుల చదువుకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కార్యకర్త పవన్ , కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పూర్తి నష్టపరిహారం ఇవ్వాలి

- ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకష్ణ డిమాండ్



ఓర్వకల్లు, ఆగస్టు 10, మనం న్యూస్: ఓర్వకల్లు మండలం కొమరోలు గ్రామంలో దళిత పేదలకు 1998 వ సంవత్సరంలో ఆనాటి ప్రభుత్వం భూమిలేని నిరుపేదలను గుర్తించి పట్టాలు ప్రదానం చేసింది అప్పటినుండి నేటి వరకు ఆ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు ఆయన తెలిపారు ప్రస్తుతం ఓర్వకల్లు మండలంలో పరిశ్రమల ఏర్పాటు కోసం భూములు సేకరణ చేస్తున్నారు అందులో భాగంగా కొమరోలు గ్రామంలో అన్ని పేద దళితులైన లక్ష్మీదేవి అయ్య మ్మ రాజు మరొక ఎనిమిది మంది భూములను ప్రభుత్వం తీసుకున్నది అయితే వారికి పూర్తి నష్టపరిహారం చెల్లించలేదు నష్టపరిహారం ఇవ్వాలని గత ఐదు సంవత్సరముల నుండి కాళ్లు అడిగేటట్లు తిరిగినప్పటికీ అధికారులలో స్పందన రావడం లేదు మూడు ఎకరాలు ఐదు ఎకరంలు పట్టా ఉన్నప్పటికీ కేవలం ఒక ఎకరా కొందరికి మరికొందరికి 80 సెంట్లుకు మాత్రమే నష్టపరిహారం చెల్లించారు. ఇది చాలా అన్యాయమని రామకష్ణ తెలిపారు ఎన్నో సంవత్సరాలుగా కంప చెట్లు రాళ్లు తొలగించి భూమిని సాగు చేయగా అటువంటి భూమికి నష్టపరిహారం పూరి స్థాయిలో ఇవ్వకపోవడం సమంజసం కాదని వెంటనే పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని లేని పక్షంలో వారి భూములు వారికి ఆన్లైన్లో ఉండేటట్లు కలెక్టర్ గారు వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈరోజు జిల్లా రెవెన్యూ కార్యాలయంలో ఏవో వెంకటేశ్వర్లు గారికి విజ్ఞాపన అందజేశారు ఏవో వెంకటేశ్వర్లు స్పందిస్తూ తప్పనిసరిగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# రేపు శుద్ధ తిరుమల

- సుందర తిరుమలను విజయవంతం చేయాలి
- టీటీడీ జెఈవో సదా భార్గవి

తిరుపతి(టీటీడీ), ఆగస్ట్ 10, మనం న్యూస్: టీటీడీ ఆధ్వర్యంలో రెండో విడతగా తిరుమల-తిరుపతి రెండు ఘాట్ రోడ్లు, నడకదారుల్లో ఆగస్టు 12వ తేదీ జరగనున్న శుద్ధ తిరుమల - సుందర తిరుమల కార్యక్రమాన్ని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని టీటీడీ జెఈవో శ్రీమతి సదా భార్గవి ఆదేశించారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి విశ్రాంతి గృహంలో గురువారం సాయంత్రం ఈ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో టీటీడీ విద్యాసంస్థల నుంచి 750 మంది విద్యార్థులు పాల్గొంటారని, ఒక్కో సెక్టార్లో 30 మంది చొప్పున 25 సెక్టార్లుగా విభజించామని చెప్పారు. ఒక్కో సెక్టార్‌లో ఎన్ఎస్ఎస్, ఎన్.సి.సి, ఇతర విద్యార్థులతోపాటు హెల్త్ వర్కర్, ఇంజినీరింగ్ మజూరు, విజిలెన్స్ సెక్యూరిటీ గార్డ్, సెక్టోరియల్ ఆఫీసర్ ఉంటారని, సీనియర్ అధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు. ఎస్వీ ఆరట్స్ కళాశాల, శ్రీ గోవిందరాజస్వామి ఆరట్స్ కళాశాల, శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల, ఎస్వీ ఓరియంటల్ కళాశాల, ఎస్వీ జూనియర్ కళాశాల, శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొంటారని, ఉదయం 5.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని వివరించారు. ఇందుకు సంబంధించి రవాణ, శానిటరీ మెటీరియల్, క్యాటరింగ్, ప్రథమ చికిత్స కిట్లు, చెత్త సేకరణ, రోప్ లు, వైర్ లెస్ సెట్లు తదితర అంశాలపై జెఈవో సమీక్షించారు. సెక్టోరియల్ ఆఫీసర్లు పాటించాల్సిన విధివిధానాలపై తగిన సూచనలు చేశారు. ఈ సమీక్షలో డీఈఓ భాస్కర్ రెడ్డి, డెప్యూటీ ఈవోలు గోవిందరాజన్, సుబ్రహ్మణ్యం, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, అదనపు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సునీల్ కుమార్, ఈఈలు మనోహర్, సురేంద్రనాథ్ రెడ్డి, ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.



## గ్రామసర్పంచ్‌ల మహాధర్నా విజయవంతం

- బీజేపీ నాయకులు




కర్నూలు, ఆగస్టు 10, మనం న్యూస్ : కర్నూలు జిల్లాలో శ్రీకష్ణదేవరాయల విగ్రహం ధర్నాచౌక్ దగ్గర నుండి కలెక్టర్ ఆఫీస్ ముట్టడి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర రథసారథి పురందేశ్వరి పిలుపు మేరకు సర్పంచుల సమస్యల గురించి భారతీయ జనతా పార్టీ మహాధర్నా కర్నూలు జిల్లా అధ్యక్షులు పోల్లంకి రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాలను అభివద్ధి చేసే సర్పంచుల నిధులే దారి మళ్లించే దౌర్భాగ్యమైన పరిపాలన ఉందని జగన్ పరిపాలన ఇంత ఘోరంగా ఉందని విమర్శిం చారు. ఈకార్యక్రమంలో కపిలేశ్వరయ్య టీజీ వెంకటేష్ రాఘవేంద్ర హరీష్ బాబు కర్నూలు జిల్లా ఇన్చార్జి అంకల్ రెడ్డి కర్నూల్ అసెంబ్లీ కన్వీనర్ రంగస్వామి వెల్పులగోపాల్ జిల్లా ప్రధానకార్యదర్శిలు నరసింహవర్మ కాశీవిశ్వనాథ్ మద్దిలేటి యాదవ్ మీడియా కన్వీనర్ రాఘవేంద్ర వివిధ మోర్చాల అధ్యక్షులు జి మాలతి గీతా మాధురి మస్తాన్ బి టీశ్రీనివాసులు హవీలేన్ బాబు శ్రీనివాసులు ఉల్చాలలక్ష్మణ్ నాయుడు మురళినాయుడు పరశురామ్ మోహన్ రెడ్డి శివరామ్ సుధాకర్ అయ్యస్వామి సూర్యకుమార్ తిమ్మరాజు భాస్కర్ మాధవ్ కర్నూల్ పార్లమెంట్ లో ఉన్నటువంటి గ్రామ సర్పంచులు అసెంబ్లీ కన్వీనర్లు వెంకటరాముడు మురహరిరెడ్డి పురుషోత్తం రెడ్డి మండలాల అధ్యక్షులు బిఈరన్న మల్లేష్ నాయుడు సురేంద్ర ఏసురాజు మధు అశోక్ బుపనమధు మహేంద్ర బాలచందర్ ఉసేన్ శివనాయుడు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఘనంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం



శాంతిపురం, ఆగష్టు 10, మనం న్యూస్: మండల పరిధిలోని రాళ్ళబుదుగూరు, చిన్నారిదొడ్డి గ్రామ పంచాయతీ సచివాలయాలలో 76 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంలో లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆజాదీకా అమృత్ మహోత్సవ్ అనే నినాదంతో దేశవ్యాప్తంగా భాగంగా మన దేశ స్ఫూర్తిని చాటుతూ నా దేశం నా భూమి సైనిక స్ఫూర్తిని చాటుతూ వీరులకు వందనం పర్యావరణ స్ఫూర్తిని చాటేందుకు నేలతల్లికి వందనం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు, మండల కో ఆప్షన్ సభ్యులు నిసార్, రాళ్ళ బుదుగూరు గ్రామ సర్పంచ్ లక్ష్మి మురుగేష్, చిన్నారిదొడ్డి గ్రామ సర్పంచ్ రేణుక బాలసుబ్రమణ్యం, గ్రామపంచాయతీ కార్యదర్శులు సి వనిత, బి సుబ్రమణ్యం రెడ్డి వైసీపీ నేతలు రమేష్, సుకుమార్,ఉపాధి హామీ ఎపిఓ అనిల్, గ్రామ సచి వాలయ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది,వాలంటీర్లు మరియు పలువురు నేతలు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్ కరుణాకర్ రెడ్డికి చిల్లీస్ అంజి సన్మానం



తిరుపతి, ఆగస్టు 10, మనం న్యూస్ : టీటీడీ బోర్డు చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిని బుధవారం ఆయన నివాస గృహంలో చిల్లీస్ అండ్ రెస్టారెంట్స్ హోటల్స్ అధినేత చిల్లీస్ అంజి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ భూమన్ కరుణాకర్ రెడ్డిని చిల్లీస్ అంజి శాలువా పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. భూమన్ కరుణాకర్ రెడ్డి మరెన్నో ఉన్నత పదవులు పొందాలని చిల్లీస్ అంజి ఆకాంక్షించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో చిల్లీ అంజి తోపాటు కార్పొరేటర్ ఎస్ కే బాబు చేజర్ల మురళి అంజి స్నేహితులు రాజా తదితరులు పాల్గొన్నారు.



# పుట్టుకతో కుడి చేయి లేదు..

## విధి రాతను ఎదిరించిన స్పెయిన్ ఫుట్‌బాలర్

అతడికి పుట్టుకతోనే కుడి చేయి లేదు. అయినా బాధపడుతూ కూర్చోలేదు. ఫుట్బాలర్ అవ్వాలని కలలు కన్నాడు. అతడి పట్టుదల ముందు విధిరాత చిన్నబోయింది. అతడి సంకల్ప బలం ముందు వైకల్యం ఓడిపోయింది. ఉన్న ఒక్క చెయ్యితోనే శరీరాన్ని సమన్వయం చేసుకుంటూ నచ్చిన ఆటలో రాణిస్తూ అందరిచేత శభాష్ అనిపించుకున్నాడు. అతడి పేరు.. అలెక్స్ సాంచెజ్. స్పెయిన్‌కు చెందిన ఈ ఫార్వార్డ్ ఆటగాడు భారత గడ్డపై తొలి మ్యాచ్ ఆడాడు. డ్యూరాండ్ కప్‌లో గోకులం కేరళ జట్టు తరపున అలెక్స్ బరిలోకి దిగాడు. దాంతో, భారత గడ్డపై ఫుట్బాల్ మ్యాచ్ ఆడిన ఒంటి చేతి ఆటగాడిగా అలెక్స్ గా గుర్తింపు సాధించాడు. ఎయిర్ ఫోర్స్ ఎఫ్సీతో జరిగిన మ్యాచ్లో అలెక్స్ తన అద్భుత టెక్నిక్‌తో ఆకట్టుకున్నాడు. ఈ మ్యాచ్లో గోకులం కేరళ 2-0తో గెలుపొందింది. ఈ ఏడాది ఆరంభంలో గోకులం కేరళ జట్టు అలెక్స్‌తో ఒప్పందం చేసుకుంది. ఈ స్పెయిర్ స్టార్ 2009లో మొదటిసారి లా లిగ క్లబ్ తరపున ఆడాడు. దాంతో, మొదటి ఫుట్బాలర్గా రికార్డు సృష్టించాడు. 34 ఏళ్ల అలెక్స్ ఇప్పటి వరకూ రియల్ జరగోజ, సీడీ తుడెలానో, సీఏ ఒసాసునే, ఉటెబొ ఫుట్బాల్ క్లబ్ వంటి జట్లకు ఆడాడు.

# 'నేనైనా నిరూపించుకోవాల్సిందే'..

## జట్టులో చోటుపై రోహిత్ ఆసక్తికర వ్యాఖ్యలు

వన్డే ప్రపంచ కప్ ఆరంభానికి ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత జట్టులో చోటు దక్కించుకోవడం అంత సులభమైన విషయం కాదని అన్నాడు. జట్టులో ఎవరి స్థానం కుడా శాశ్వతం కాదని, మెరుగైన ప్రదర్శన చేసిన వాళ్లకు అవకాశాలు లభించడం పక్కా అని రోహిత్ పేర్కొన్నాడు. మరికొన్ని రోజుల్లో ఆసియా కప్‌తో పాటు ప్రతి ష్ఠాత్మక వన్డే ప్రపంచ కప్ జరుగనున్న నేపథ్యంలో రోహిత్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 'జట్టులో ఎవరి స్థానం శాశ్వతం కాదు. అఖరికి నా ఎంపిక కూడా ఆటోమెటిక్గా జరగదు. నాలుగో స్థానంలో స్థిరంగా రాణించే ప్లేయర్ కోసం చాన్నాళ్లుగా వేట కొనసాగుతోంది. యువరాజ్ సింగ్ తర్వాత ఆ స్థానంలో నిలకడగా ఆడిన ప్లేయర్ లేడు. శ్రేయస్ అయ్యర్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేస్తాడనుకుంటే గాయం కారణంగా జట్టుకు దూరమయ్యాడు. ఆ స్థానంలో అతడి గణాంకాలు చాలా బాగున్నాయి. అయితే ఆటగాళ్ల గాయాలు జట్టును దెబ్బతీస్తున్నాయి. గత నాలుగైదేళ్లలో ఆ స్థానంలో చాలా మంది బ్యాటింగ్ చేశారు. జట్టులో ఎవరి స్థానానికి భరోసా లేదు. కేఎల్ రాహుల్ , శ్రేయస్ చాన్నాళ్లుగా ఆటకు దూరంగా ఉంటున్నారు. త్వరలోనే ఆసియా కప్ కోసం జట్టు ఎంపిక జరుగుతుంది. ఎలాంటి నిర్ణయాలు ఉంటాయో చూడాలి' అని హిట్మ్యాన్ పేర్కొన్నాడు. మెగా టోర్నీ సన్నాహకాల్లో భాగంగా భారత జట్టు వెస్టిండీస్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. హార్దిక్ పాండ్యా సారథ్యంలోని టీమిండియా విండీస్‌తో ఐదు మ్యాచ్ల టీ20 సిరీస్ ఆడుతుండగా సీనియర్ ఆటగాళ్లు విశ్రాంతి తీసుకుంటున్నారు.



# క్రికెట్ చరిత్రలో ఒకే ఒక్కడు..!



హైదరాబాద్ : టీమిండియా యువ బ్యాటర్ పృథ్వీ షా చరిత్ర సృష్టించాడు. లిస్ట్-ఏ క్రికెట్లో రెండు వేర్వేరు దేశాల్లో డబుల్ సెంచరీలు బాదిన ఏకైక బ్యాటర్‌గా రికార్డు నమోదు చేశాడు. ప్రస్తుతం ఇంగ్లండ్ దేశవాళీ క్రికెట్ ఆడుతున్న పృథ్వీ షా.. వన్డేకప్-2023 టోర్నీలో విధ్వంసకర డబుల్ సెంచరీ బాదిన విషయం తెలిసిందే. ఈ టోర్నీలో నార్తాంప్టన్ షైర్ టీమ్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న పృథ్వీ షా.. బుధవారం సోమర్సెట్తో జరిగిన మ్యాచ్లో 153 బంతుల్లో 244 పరుగులు చేశాడు. పృథ్వీ షా ఇన్నింగ్స్‌లో 28 ఫోర్లు, 11 సిక్సతో మొత్తం 39 బౌండరీలు ఉండటం విశేషం. 2020-21 విజయ్ హజారే ట్రోఫీలో ముంబై తరపున 227 పరుగుల చేసిన పృథ్వీ షా.. తాజా ద్విశతకంతో రెండు దేశాల్లో ఈ ఫీట్ సాధించిన ప్లేయర్‌గా నిలిచాడు. వన్డే కప్‌లో ఓలీ రాబిన్సన్ పేరిట ఉన్న అత్యధిక వ్యక్తిగత స్కోర్ 206 పరుగులను పృథ్వీ షా అధిగమించాడు. లిస్ట్ ఏ మ్యాచ్లో వ్యక్తిగతంగా అత్యధిక స్కోర్ నమోదు చేశాడు. పురుషుల లిస్ట్ క్రికెట్లో అత్యధిక బౌండరీలు బాదిన మూడో ప్లేయర్‌గా నిలిచాడు. ఇంగ్లండ్ లిస్ట్ ఏ క్రికెట్లో ఇది రెండో వ్యక్తిగత స్కోర్. 2002 గ్లోకోస్టర్ ట్రోఫీలో అలీ బ్రౌన్స్ 268 రన్స్ చేశాడు. అత్యధిక లిస్ట్ ఏ డబుల్ సెంచరీలు కలిగిన రెండో భారత ప్లేయర్‌గా పృథ్వీ షా రికార్డుకెక్కాడు. ఈ జాబితాలో రోహిత్ శర్మ ముందున్నాడు. వన్డే కప్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా పృథ్వీ షా.. చతేశ్వర్ పుజారాను అధిగమించాడు. ఇక పృథ్వీ షా ఇన్నింగ్స్‌తో అతని ఇష్ట దైవం సాయిబాబానే షాకయ్యాడని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో నార్తాంప్టన్షైర్ 87 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్ అనంతరం తన ఇన్నింగ్స్‌పై మాట్లాడిన పృథ్వీ షా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'భారత సెలెక్టర్లు నా గురించి ఏం అనుకుం టున్నారని అస్సలు ఆలో చించడం లేదు. నా ఆటను ఆస్వాదించడంపై మాత్రమే ఫోకస్ పెట్టాను. ఇక్కడి ఆటగాళ్లు, సహాయక బృందంతో చక్కటి సమయం గడుపు తున్నాను. నార్తంప్టన్షైర్ నాకు ఈ అవకాశం ఇచ్చింది. వారు నన్ను చాలా బాగా చూసుకుంటున్నారు. నేను ఆటను ఆస్వాది స్తున్నాను. 'అని చెప్పుకొచ్చాడు.

# పవన్‌కు నా సపోర్ట్

## వీడియో రిలీజ్ చేసిన రేణు దేశాయ్

రేణు దేశాయ్. ఈ పేరుకు ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఎందుకంటే ఒకప్పుడు కేరాఫ్ పవన్ కళ్యాణ్‌గా ఉండే ఈమె ఆ తర్వాత తనకంటూ సొంత గుర్తింపు తెచ్చుకుంది. 17 ఏండ్లుగా సినిమాలకు దూరంగా ఉన్న రేణు దేశాయ్.. తాజాగా రవితేజ హీరోగా నటిస్తున్న టైగర్ నాగేశ్వర రావులో కీ రోల్ ప్లే చేస్తుంది. అయితే పవన్ కళ్యాణ్ మూడు పెళ్లిళ్ల గురించి వెబ్ సిరీస్ తీస్తున్నారన్నా విషయంపై రేణు దేశాయి తాజాగా సంచలన వీడియో విడుదల చేసింది. 'సినీ నటుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పెళ్ళిళ్ళ మీద వెబ్ సిరీస్, సినిమాలు తీస్తామని కొందరు రాజకీయ నాయకులు సోషల్ మీడియాలో అంటున్నారు.. అది మంచి పని కాదు'.. అంటూ రేణు దేశాయ్ తెలిపింది. ఈ వెబ్ సిరీస్లో ఆయన పిల్లల గురించి.. మాజీ భార్యల జీవితం గురించి ఉంటుందని తెలిసింది. నా ఇద్దరు పిల్లలనే కాదు. అయన మిగతా ఇద్దరి పిల్లలని కూడా ఇందులోకి లాగొద్దు. పర్సనల్గా ఆయన వల్ల నేను హర్ట్ అయ్యింది నిజం. నేను మూవ్ ఆన్ అయ్యాను కానీ.. పర్సనల్ లైఫ్ పక్కన పెడితే సొసైటీకి ఆయన వల్ల మంచి జరుగుతుంది నమ్ముతున్నాను. పొలిటికల్గా పవన్కు నా సపోర్ట్ ఎప్పుడు ఉంటుంది. రాజకీయాలు ఉంటే ప్రొఫెషనల్గా చూసుకోండి.. కానీ మా వ్యక్తిగత జీవితాలను ఇందులోకి లాగకండి అంటూ రేణు దేశాయ్ ఆవేదన వ్యక్తం చేసింది.





# బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో సిద్దు జొన్నలగడ్డ

'డీజే టిల్లు' చిత్రంలో హీరోగా తన నటనతో, డైలాగ్ డెలివరీతో ఆకట్టుకున్న కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డ. ఈ సినిమాతో సిద్ధూకు యూత్లో మాములు క్రేజ్ రాలేదు. ప్రస్తుతం ఈ సినిమాకు సీక్వెల్ తెరకెక్కుతుంది. ఇక ఇదిలా ఉంటే సిద్ధూ తన తదుపరి సినిమాను అనౌన్స్ చేశాడు. తనకు ఆరెంజ్ సినిమాలో క్యారెక్టర్ రోల్ ఇచ్చిన దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్‌తో సిద్ధూ తన నెక్స్ట్ సినిమా చేయబోతున్నాడు. తాజాగా ఈ ప్రాజెక్ట్ ఓపెనింగ్ గురువారం అట్టహాసంగా జరిగింది. ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు ప్రారంభంకాగా ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ క్లాప్ ఇచ్చి.. సినిమా ఓపెనింగ్ చేశారు. ఇక ఈ సినిమాకు హ్యారిస్ జయరాజ్ స్వరాలు సమకూర్చుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. ఈ కార్యక్రమానికి స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు, దర్శకురాలు నందిని రెడ్డితోపాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

## మనం సినిమా

manamcinema




# బాలయ్య ఊరమాస్ లుక్..

## భగవంత్ కేసరి నుంచి కొత్త పోస్టర్

టాలీవుడ్ యాక్టర్ నందమూరి బాలకృష్ణ నటిస్తున్న తాజా చిత్రం భగవంత్ కేసరి. ఎన్బీకే 108గా వస్తున్న ఈ చిత్రానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నాడు. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్తో పాటు టీజర్ నెట్టింట హల్ చల్ చేస్తూ.. ఫ్యాన్స్‌లో జోష్ నింపుతున్నాయి. ఇక దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ చిత్రాన్ని అక్టోబర్ 19న విడుదల చేయబోతున్నట్లు నిర్మాతలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇంకా 70 రోజులే అంటూ మేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో బాలకృష్ణ చేతిలో గొడ్డలి పట్టుకొని యాక్షన్ మోడ్‌లో కనిపిస్తున్నారు. పెళ్లి సందడి ఫేం శ్రీలీల కీలక పాత్ర పోషిస్తోంది.

# రష్మికని టాలీవుడ్ లైట్ తీసుకుందా..?

కన్నడ భామ రష్మిక మందన్న టాలీవుడ్‌లో దూకుడు తగ్గించిందని చెప్పొచ్చు. మొన్నటిదాకా వరుస స్టార్ ఛాన్స్ లతో ఊగిపోయిన అమ్మడు ఇప్పుడు అవకాశాలు లేక ఖాళీగా ఉంది. అయితే తెలుగులో చేయకపోయినా బాలీవుడ్‌లో సినిమాలు చేసిన రష్మిక ఇప్పుడు అక్కడ కూడా ఆఫర్లు రాకపోవడంతో మళ్లీ టాలీవుడ్ బాట పట్టింది. రష్మిక ప్రస్తుతం సందీప్ వంగా డైరెక్షన్‌లో వస్తున్న యానిమల్ సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాతో పాటుగా అల్లు అర్జున్ పుష్ప 2 లో కూడా నటిస్తుంది. పుష్ప 1 సూపర్ హిట్ అవడంతో పుష్ప 2 పై అంచనాలు పెరిగాయి. అయితే పుష్ప 2లో రష్మిక పాత్ర నిడివి చాలా తక్కువ ఉంటుందని తెలుస్తుంది. ఈ సినిమా తర్వాత రీసెంట్‌గా రెయిన్‌బో అని ఒక పాన్ ఇండియా ఫిమేల్ సెంట్రిక్ సినిమాను ఓకే చేసింది అమ్మడు. ఆ సినిమాల తర్వాత మరో ఆఫర్ రాలేదు. ఈమధ్యనే నితిన్ సినిమాలో ఛాన్స్ వచ్చినట్టే వచ్చి చేజారింది. అసలు నితిన్ సినిమా నుంచి రష్మిక ఎందుకు బయటకు వచ్చిందన్న రీజన్ ఇంతవరకు బయటకు రాలేదు. అయితే కొందరు అదంతా పబ్లిసిటీ కోసమే తప్ప నితిన్ సినిమాలో రష్మిక చేస్తుందని అంటున్నారు. భీష్మ కాంబోలో వస్తున్న ఈ సినిమా మరోసారి ఆ మ్యాజిక్ రిపీట్ చేయాలని చూస్తున్నారు. అసలు టాలీవుడ్ నుంచి రష్మికకు ఆఫర్లు ఎందుకు రావట్లేదు అంటే కథ విషయంలో క్యారెక్టర్స్ విషయంలో రష్మిక వివరాలు అడుగుతుందట.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.